بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపుటి: 10

సంచిక : 43-44

వార్షిక చందా 600/-రూ॥

23-30 అక్టోబర్ 2025 క్రీ. శ. 23-30 ఇఖా 1404 హి. శ.

30 రబీఉస్సాని 07 జమాది ఉల్ అవ్వల్ 1447 హి.ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)** జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَنۡفِقُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَلَا تُلۡقُوۡا بِاَيۡدِيۡكُمۡ اِلَى التَّهۡلُكَةِ ۛۚ وَاَحۡسِنُوۡا ۛۚ اِنَّ اللّٰهَ يُحِبُّ الۡمُحۡسِنِيۡنَ ○

(سورۃ البقرۃ:196)

**అనువాదం:** అల్లాహు మార్గములో ఖర్చు చేయుము. చేతులారా వినాశనమును కోరి తెచ్చుకోకుము. మంచినే చేయుడు. నిశ్చయముగా ఉపకారం చేయువారిని అల్లాహ్ ప్రేమించును.

**(బఖరహ్:196)**

---

**నా ద్వారా ఇన్షా అల్లాహ్ ఒక సంస్కారవంతమైన సమాజం ఏర్పాటు చేయబడుతుంది. మీలో ఉన్నత సుగుణాలను ప్రదర్శించని వారు కొన్ని రోజుల అతిథులు మాత్రమే.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నేను ఒక పుస్తకాన్ని తయారు చేయబోతున్నాను. అందులో తమ ఉద్రేకాలను అదుపు చేసుకోలేని వారందరిని వేరు చేయబోతున్నాను. చిన్న చిన్న విషయాలకే తగాద పడుతుంటారు. ఉదా॥ ఒక వ్యక్తి ఫలాన వ్యక్తి 10 గజాల దూరం దూకినాడు అని పలికినచో రెండవ వ్యక్తి ఆ విషయంపై వాదోపవాదాలు చేస్తుంటాడు. ఇలా కొనసాగినచో అసూయలు ఏర్పడుతాయి. ఈర్ష్య, ద్వేషాలను దూరం చేయడం కూడ మహ్దీ సంకేతంలో ఒకటి. కావున ఆ సంకేతం పూర్తి గావించ బడదా?. తప్పకుండా పూర్తి గావించబడుతుంది. మీరు ఎందుకు సహనాన్ని పాటించడం లేదు. వైద్య వ్యవహారంను చూడండి. ఎప్పటి వరకైతే జబ్బును పూర్తిగ బాగుచేయడం కుదురదో అప్పటి వరకు రోగి బాగుపడదు. నా ద్వారా ఇన్షా అల్లాహ్ ఒక సంస్కారవంతమైన సమాజం ఏర్పాటు చేయబడుతుంది. పరస్పరం ద్వేషించుకోవడానికి గలకారణాలేమిటి?. లోభితనం, ప్రదర్శనకారితత్వం, స్వార్థం, ఇతర ఉద్రేకాలు. నేను ఇప్పుడే చెప్పాను. నేను త్వరలో ఒక పుస్తకాన్ని తయారు చేయబోతున్నాను. అందులో తమను తాము అదుపు చేసుకోలేని వారిని, పరస్పరం ప్రేమానురాగాలతో, సోదరభావంతో వ్యవహరించని వారిని ఈ సమాజం నుండి వేరుచేస్తాను. ఇలాంటి తత్వంగల వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీలో ఉన్నత సుగుణాలను ప్రదర్శించని వారు కొన్ని రోజుల అతిథులు మాత్రమే. ఇతరుల కారణంగా నేను ఏ విధమైన ఆరోపణలను ఎదుర్కొవాలనుకోవడం లేదు. ఒక వ్యక్తి నా సమాజంలో ఉన్నప్పటికి నా ఆకాంక్షకు అనుగుణముగా నడుచుకోక పోయినచో అతడు ఎండిపోయిన కొమ్మతో సమానం. ఆ కొమ్మను తోటమాలి కొట్టివేయకుండా ఏమి చేస్తాడు?. ఎండిన కొమ్మ ఇతర పచ్చని కొమ్మలతో కలిసి నీటిని త్రాగుతుంది కాని, అది ఆ కొమ్మను పచ్చగా చేసుకోలేదు. పైగా ఆ కొమ్మ మరొక కొమ్మను ఎండగొడుతుంది. అందుకే భయపడుము. స్వయముగా తమను చికిత్స చేసుకోనివారు ఎవరు కూడ నాతో ఉండరు.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 458. ప్రచురణ 2018 ఖాదియాన్)**

---

**కొంత మంది లోభితనం వలన తమ పిల్లలకు సరైన క్రమశిక్షణను నేర్పించరు. వారికి కావాలసిన సరైన ఆహారాన్ని సమకూర్చరు. లేదా పిల్లల పెరుగుదలకు కావాలసిన ఆహారాన్ని అందించరు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయిల్‌కు చెందిన 32వ సూక్తి వలా తఖ్‌తులూ అవ్‌లాదకుం ఖషియత ఇమ్‌లాఖిన్ నహను నర్‌జుఖుహుం వ ఇయ్యాకుం ఇన్న ఖతలహుం కాన ఖిత్‌అన్ కబీరను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

లా తఖ్‌తులూ అవ్‌లాదకుం ఖషియత ఇమ్‌లాఖ్ అనగా పిల్లలపై ధనమును ఖర్చు చేయవలసి వస్తుందనే భయంతో మీరు మీ పిల్లలను చంపుకోకండి. ఈ ఆదేశం కేవలం బాలికలను హతమార్చుతారని ఉద్దేశంతో చేసినది కాదు. ఎందుకనగా ఖుర్ఆన్ కరీం ఎక్కడ కూడ ధనమును ఖర్చుచేయు భయంతో ప్రజలు బాలికలను హతమార్చుతున్నారు అని పేర్కొనలేదు. బాలికలు జన్మించడంను తమ అవమానంగా భావించి హతమార్చు తారు అని మాత్రమే పేర్కొన్నది. అదే విధముగా పేదరికం వలన గాని, పోషించలేని స్థితి వలన గాని పిల్లలను హతమార్చడం అని కూడ ఈ సూక్తి ఏమాత్రం అర్థం కాదు.

ఎందుకనగా ఇమ్‌లాఖ్ అనే పదానికి పేదరికం, నిస్సహాస్థితి అనే అర్థాలే లేవు. కేవలం ధనమును ఖర్చు చేయడం మాత్రమే దాని అర్థం. కావున ఈ సూక్తి అర్థమేమనగా సిరిసంపదలను నాశనం చేస్తున్నాడనే భయంతో పిల్లలను హత మార్చకుము.

తమ సంపద తరిగిపోకూడదని కూడ ఎవరైన తమ పిల్లలను హతమార్చు కుంటారా?అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది.

ఈ క్రమంలో మనం ప్రపంచాన్ని చూసినచో ఇలాంటి ఘటనలు, సంఘటనలు ప్రజల మదిలో ఎక్కడ కదలాడినట్లుగా కనిపించవు. పైగా ధనము లేని వారు కూడ తమ పిల్లలను చంపుకోవడం మనకు ఎక్కడ కనిపించదు. కావున ఈ సూక్తి యొక్క భావం మరొకటై ఉండాలి. అందుకే మానవులమైన మనం ఆ నేరాన్ని గూర్చి అన్వేషించాలని అర్థమవుతుంది. ఈ క్రమంలో మనం వివిధ స్వభావాలు కల్గిన మానవులను పరిశీలించి చూసినచో మనకు తెలియునదేమనగా కొంత మంది లోభితనం వలన తమ పిల్లలకు సరైన క్రమశిక్షణను నేర్పించరు. వారికి కావాలసిన సరైన ఆహారాన్ని సమకూర్చరు. లేదా పిల్లల పెరుగుదలకు కావాలసిన ఆహారాన్ని అందించరు. తెలివి తక్కువ వారిలోనే ఇలాంటి పిసినారులు ఎక్కువగా ఉంటారు. వారిపై ఎక్కడ ధనమును ఖర్చుచేయవలసి వస్తుందో అనే భయంతో విషంతో గాని లేదా గొంతునులిపి గాని తమ పిల్లలను చంపుకుంటారు. ఇలాంటి పిసినారులు సాధారణ ప్రజానీకంలో మనకు ఎక్కువగానే కనిపిస్తుంటారు. అనగా వారి వద్ద ధనము ఉన్నప్పటికి వారి పిల్లలకు సరైన పోషక ఆహారాన్ని సమకూర్చలేరు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూజర్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నాను. ప్రవక్త (స) ఉహద్ పర్వతాన్ని చూసి ఇలా అన్నారు: ఒకవేళ ఈ పర్వతాన్ని నా కోసం బంగారు పర్వతంగా మార్చబడినచో, ఇందులో ఒక దినార్ కూడ మూడు రోజుల కంటే ఎక్కువ నా వద్ద ఉంచుకోవడానికి నేను ఇష్టపడను. ఆ అప్పు తీర్చుటకైనచో నిల్వ ఉంచెదను. ప్రవక్త (స) మరల ఇలా తెలిపారు: ఎవరైతే ఈ విధముగా సంపదను ఖర్చు చేస్తారో వారిని మినహాయించి మిగిలిన వారందరు ఎంత సంపన్నులైతే అంత ఎక్కువ ఆశ పరులు.

**ఇన్నల్ అక్‌సరీన హుముల్ అఖల్లూన్:**

హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు ఇలా తెలిపారు. ఈ వాక్యము విభిన్న అర్థాలను కల్గిన సంపూర్ణ వాక్యము. దీని అర్థమేమనగా, కేవలం ధనమును సమకూర్చువారినే ధనవంతులు అనరు. నిజానికి చాలా మంది ధనవంతులు తమ సద్గుణాలను కోల్పోవడం వలన అభాగ్యులుగా మిగిలిపోతారు. అందుకే ధనమును సమకూర్చువారే ధనవంతులు కారు, చుట్టు ప్రక్కల వారిపై ఖర్చు చేయువారే అసలైన ధనవంతులు. అనగా ధార్మిక, ప్రాపంచిక ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ఖర్చు చేయడంతో ధన సేకరణ లక్ష్యం నెరవేరుతుంది. ఎవరైతే ధనమును సమకూర్చుకొని, ఇతరుల హక్కులను చెల్లించడో అతడే అందరి కంటే ఎక్కువ దురదృష్టవంతుడు. కాని ఎవరైతే తన ధనముతో ఇతరుల హక్కులను నెరవేర్చుతాడో అతడే అసలైన ధనవంతుడు. ఎందుకనగా అతడే ధనము యొక్క అసలు ఉద్దేశాన్ని నెరవేర్చినవాడును. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధనము పట్ల ఇలాంటి దృక్కోణంను కల్గియుండడం అత్యున్నత స్థాయి వివేకతకు నిదర్శనం.

**(సహీ బుఖారి, కితాబుల్ ఇస్తఖ్రాజ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మౌతా యుద్ధం గురించి చర్చ జరుగుతోంది. ఈ యుద్ధానికి సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజికు వీడ్కోలు పలికినప్పుడు, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను గుర్తుంచుకునే విధముగా నాకు మీరు ఆదేశించండి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "రేపు, మీరు ఎక్కువగా సజ్దాలు చేయని ప్రజల ప్రదేశానికి వెళ్తున్నారు. మీరు అక్కడ చాలా ఎక్కువగా సజ్దాలు చేయాలి."

---

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన నాయకులకు ప్రజలు వీడ్కోలు పలికారు. వారు హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజికు వీడ్కోలు పలికినప్పుడు, అతను ఏడవడం ప్రారంభించాడు. సహచరులు ఏడ్చడానికి కారణం ఏమిటని అతన్ని అడిగారు. అతను ఇలా జవాబిచ్చాడు, "అల్లాహ్ ప్రమాణం! నేను ఈ లోకాన్ని ప్రేమించను, నిన్ను కూడా ప్రేమించను. అగ్ని గురించి ప్రస్తావించే ఈ సూక్తులను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) పఠించడం నేను విన్నాను.

---

హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజి మొదటి సారి ముస్లింలతో కలిసి యుద్ధంలో పాల్గొన్న ప్రస్తావన గలదు. హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజి ఒక ప్రసిద్ధ యోధుడు. ఆ సమయంలో, అతను సైన్యంలో కేవలం ఒక సాధారణ సైనికుడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కోసం సైన్యాన్ని సమీకరించె సమయానికి హజ్రత్ ఖలీద్ రజి ఇస్లాంలోకి ప్రవేశించి కేవలం మూడు నెలలు మాత్రమే గడిచాయి.

---

ముస్లింలు వాదిఉల్-ఖురాకు చేరుకున్నప్పుడు, షురహ్బీల్ తన సోదరుడు సుదస్‌ను యాభై మంది అవిశ్వాసులతో వారిని ఎదుర్కోవడానికి పంపాడు. వారు ముస్లింలతో పోరాడారు. సుదస్ పురుషులు ఓడిపోయారు మరియు అతను కూడా చంపబడ్డాడు. తరువాత ముస్లింలు మరింత ముందుకు సాగి మౌతా ముందు ఉన్న సిరియన్ మాన్ ప్రాంతానికి చేరుకున్నారు.

---

హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ రజి తన కుడి చేతితో పతాకమును పట్టుకున్నారు. ఆ చేయి తెగిపోయినప్పుడు వారు దానిని తన ఎడమ చేతితో పట్టుకున్నారు. అది కూడా తెగిపోయినప్పుడు, వారు ఆ పతాకమును తన రెండు మేచేతులతో తన ఛాతీపై నొక్కి పట్టుకున్నారు. చివరికి వారు కూడ వీరమరణం పొందారు.

---

ప్రపంచం యొక్క సాధారణ స్థితి కోసం ప్రార్థనల కోసం నేను నిరంతరం గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా, పాకిస్తాన్ మరియు భారతదేశంలో ప్రస్తుత పరిస్థితుల కోసం ప్రార్థించండి...సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అన్యాయాలను అంతం చేయుగాకా! అణచివేతకు గురైన వారిని రక్షించుగాకా! మరియు ప్రభుత్వాలకు జ్ఞానం ప్రసాదించుగాకా!. తద్వారా వారు యుద్ధం వైపు ముందుకు సాగదానికి బదులుగా, శాంతి మరియు సయోధ్య ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు మరియు అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించవచ్చు.

---

జుమా ప్రసంగం తర్వాత, ఒక అమరవీరుడి జనాజ నమాజ్ చదివించుతాను. రఫీక్ అహ్మద్ సాహిబ్ కుమారుడు, ముహమ్మద్ ఆసిఫ్ సాహిబ్ గారు ఖులైర్ జిల్లాలోని కసూర్ నివాసి. అహ్మదీయత్ వ్యతిరేకులు ఏప్రిల్ 24న అతన్ని కాల్చి చంపారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారు వీరమరణం పొందునాటికి వార్తి వయస్సు 19 సంవత్సరాలు. అతను ఒక యువకుడు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 మే 2025, ( 02 హిజ్రత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

మౌతా యుద్ధం గురించి చర్చ జరుగుతోంది. ఈ యుద్ధానికి సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజికు వీడ్కోలు పలికినప్పుడు, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను గుర్తుంచుకునే విధముగా నాకు మీరు ఆదేశించండి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "రేపు, మీరు ఎక్కువగా సజ్దాలు చేయని ప్రజల ప్రదేశానికి వెళ్తున్నారు. మీరు అక్కడ చాలా ఎక్కువగా సజ్దాలు చేయాలి." ఇది చాలా అసాధారణమైన ఆదేశం. ఈ రోజుల్లో, మనం నివసిస్తున్న దేశాలలో కూడా ఇదే పరిస్థితి. ప్రజలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మరచిపోయారు. ప్రస్తుతం, మరియు ఈ యుగంలో, అహ్మదీలు తమ ఆరాధన పట్ల చాలా శ్రద్ధ వహించాలి.

దీని తరువాత, వారు రజి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నాకు మరింత మార్గదర్శకత్వం ఇవ్వండి" అని అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను గుర్తుంచుకోండి. మీరు ఆయనను మీ సహాయకుడిగా కోరుకునే ఏ విషయంలోనైనా ఆయన మీకు సహాయకుడిగా ఉంటాడు." అల్లాహ్ జ్ఞాపకం చేసుకోవడం చాలా ముఖ్యమైనది. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి వెళ్ళుతూ మరల వెనక్కి తిరిగి వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ ఒక్కడే. కావున అతను బేసి సంఖ్యలో ఉన్న వాటిని ఇష్టపడతాడు" అని అన్నారు. అందుకు, దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఓ ఇబ్న్ రవాహా! మీరు ప్రశ్నలు అడుగుతూనే ఉంటారా? ఇది సరిపోతుంది. మీరు నిస్సహాయ స్థితిలో ఉన్నచో, ఒకవేళ మీరు పది మంది వ్యక్తులకు అన్యాయం చేసి ఉంటే, ఒక్క వ్యక్తికైన మంచి చేయకుండా ఉండకండి." మరో మాటలో చెప్పాలంటే, చాలా తప్పులు చేసిన తర్వాత కూడా, మీరు అల్లాహ్ కొరకు ఒక మంచి పని చేస్తే మరియు మీ హృదయంలో అల్లాహ్ పట్ల భయభక్తులు ఉంటే, అప్పుడు అల్లాహ్ అత్యంత క్షమించేవాడు. అందువల్ల, అల్లాహ్ సత్కార్యాలు చేసేవారిని క్షమిస్తాడు. అతని దయ చాలా విస్తారమైనది. మీరు ఎల్లప్పుడూ సత్కార్యాలు చేయడానికి మరియు చెడులకు దూరంగా ఉండటానికి మీ వంతు ప్రయత్నం చేయాలి. అంతేగాని ప్రతిసారి మీరు మొదట పది తప్పులు చేసి, నేను ఒక పుణ్యం చేశానని చెప్పుకోకూడదు. దీనికి బదులుగా, నిజంగా పశ్చాత్తాపపడే వ్యక్తి, చెడులు చేసిన తర్వాత అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలను పొందడానికి మరిన్ని దుష్టకార్యాలు చేయకుండా ఉండటానికి ప్రయత్నిస్తాడు మరియు సత్కార్యాలు చేస్తాడు. ఏదేమైనా, ఒక్క పుణ్యకార్యం కూడా చేయకుండా ఉండకూడదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినప్పుడు, హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి , "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను మిమ్మల్ని ఇంకే ప్రశ్నలు అడగను." అని అన్నాడు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీలు 146-147)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన నాయకులకు ప్రజలు వీడ్కోలు పలికారు. వారు హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజికు వీడ్కోలు పలికినప్పుడు, అతను ఏడవడం ప్రారంభించాడు. సహచరులు ఏడ్చడానికి కారణం ఏమిటని అతన్ని అడిగారు. అతను ఇలా జవాబిచ్చాడు, "అల్లాహ్ ప్రమాణం! నేను ఈ లోకాన్ని ప్రేమించను, నిన్ను కూడా ప్రేమించను. అగ్ని గురించి ప్రస్తావించే ఈ సూక్తులను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) పఠించడం నేను విన్నాను:

**వ ఇన్ మిన్ కుమ్ ఇల్లా వారిదుహా కాన అలా రబ్బిక హత్మన్ మ్మఖ్‌జియ్యా**

(మర్యమ్:72) అనగా "“మీలో ఎవరూ దాని వద్దకు రాకుండా ఉండరు. ఇది మీ ప్రభువు యొక్క నిర్ణయించబడిన ఆదేశం.’ అతను ఇంకా ఇలా అన్నాడు, “ఇలాంటి సంఘటనలు జరుగుతాయి మరియు నేను తిరిగి వచ్చినప్పుడు నా పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలియదు.” అప్పుడు ముస్లింలు, “అల్లాహ్ మీతో ఉంటాడు మరియు అతను మీ అందరి నుండి దానిని తొలగించును గాకా! మరియు మీరు ధర్మబద్ధమైన స్థితిలో మా వద్దకు తిరిగి రండి.” అని అన్నారు.

**(సుబులుల్-హుదా వర్రిషాద్, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజీ. 145)**

వీడ్కోలు పలికిన వారు వారందరి కోసం ప్రార్థించారు. వారిలో ఇంత భయము ఉన్నది. నిజానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విశ్వాసి నరకంలోకి ప్రవేశించడని చెప్పాడు. ఇక్కడ, అర్థం ఏమిటంటే, కొన్నిసార్లు, విశ్వాసులు అవిశ్వాసుల వల్ల కలిగే బాధల కారణంగా ఈ ప్రపంచంలో కూడా నరకం యొక్క రూపాన్ని అనుభవిస్తారు. అయితే, మరణానంతర నరకం వారి నుండి చాలా దూరంగా ఉంటుంది. దీనిని అర్థం చేసుకున్న సహచరులు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ ప్రాపంచిక బాధలను మీ నుండి కూడా తొలగిస్తాడు, మీరు ధర్మబద్ధమైన స్థితిలో మా వద్దకు తిరిగి వచ్చేదరు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆశీర్వాదాలు మీతో ఉండుగాకా! అని అన్నారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి జుమా నమాజ్ తరువాత మదీనా నుండి బయలుదేరారని వ్రాయబడింది. హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మౌతా వైపు యుద్ధం కొరకు సహచరుల ఒక సైన్యంను పంపారు. వారిలో హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి కూడా ఉన్నాడు. ఆ రోజు శుక్రవారం. మిగిలిన సహచరులు అప్పటికే బయలుదేరి వెళ్ళారు, కానీ హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి తాను జుమా నమాజ్‌ను ప్రవక్తతో కలిసి చేసి, ఆ తర్వాత వారితో చేరతానని భావించాడు. ఆయన ప్రవక్తతో కలిసి ప్రార్థన చేస్తుండగా, ప్రవక్త ఆయన వైపు చూసి, “నీవు నీ సహచరులతో వెళ్ళకుండా ఏది ఆపింది?” అని అడిగారు. అందుకు అతడు “నేను మీతో జుమా నమాజ్ చదివిన తరువాత వారితో చేరాలని కోరుకున్నాను” అని అన్నాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, “నీవు భూమిలో ఉన్నదంతా ఖర్చు చేసినా, ఇప్పటికే ప్రయాణించిన వారి శుభములను పొందలేవు.” అన్నారు. **(సునన్ -తిర్మిజి, అబ్వాబ్-ఉల్-జుముఆ.... హదీసులు 527)** అంటే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి పంపిన తర్వాత, జుమా నమాజ్ చదవడం కోసం వెనుక ఉండకుండా వారితో పాటు వెళ్లడం తప్పనిసరి.

హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజి మొదటి సారి ముస్లింలతో కలిసి యుద్ధంలో పాల్గొన్న ప్రస్తావన గలదు. హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజి ఒక ప్రసిద్ధ యోధుడు. ఆ సమయంలో, అతను సైన్యంలో కేవలం ఒక సాధారణ సైనికుడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కోసం సైన్యాన్ని సమీకరించే సమయానికి హజ్రత్ ఖలీద్ రజి ఇస్లాంలోకి ప్రవేశించి కేవలం మూడు నెలలు మాత్రమే గడిచాయి.

**(ఘజ్వా మౌతా, అల్లామా ముహమ్మద్ బష్మిల్ నఫీస్ అకాడమీ, కరాచీ, పేజీ 273)**

ముస్లింలు మదీనా నుండి కొద్ది దూరం ముందుకు వెళ్ళినప్పుడు, వారి కదలిక వార్త శత్రువులకు చేరుకుంది మరియు వారు యుద్ధానికి సిద్ధం కావడం ప్రారంభించారు. మదీనాలోని కపటులు మరియు యూదులు ముస్లిం సైన్యం సమావేశమై సిరియా వైపు బయలు దేరిన వార్తను వ్యాపింప జేసినట్లు ఉన్నారు. తద్వారా వారితో పోరాడటానికి సిద్ధమవుతున్న క్రైస్తవులు రక్షణాత్మక ఏర్పాట్లు చేసుకోగలిగారు.

షురహ్బీల్ బిన్ అమర్ అరేబియా ద్వీపకల్పానికి ఆనుకుని ఉన్న సిరియా దక్షిణ ప్రాంతాలకు రోమన్ గవర్నర్‌గా కొనసాగుతున్నాడు. . ముస్లిం సైన్యం యొక్క కవాతు గురించి మదీనాలోని రోమన్ గూఢచారుల నుండి అతనికి సమాచారం అందింది. ముస్లింలు సిరియా వైపు కవాతు చేస్తున్నారని రోమన్లకు తెలియజేయడానికి అతను ఒక వ్యక్తిని పంపాడు మరియు దక్షిణ సిరియాలో రోమన్లతో పొత్తు పెట్టుకున్న తెగల నుండి సైన్యాన్ని సేకరించడం ప్రారంభించాడు. ఈ సమయంలో, అతను తన సోదరుడిని మరియు కొంతమంది వ్యక్తులను ముందస్తు బృందంగా పంపి ముస్లిం సైన్యం గురించి సమాచారాన్ని సేకరించాడు.

**(ఘజ్వా మౌతా, అల్లామా ముహమ్మద్ బష్మిల్, నఫీస్ అకాడమీ, కరాచీ, పేజీలు 277-278)**

షురహ్బీల్ బిన్ అమర్ 1,00,000 కంటే ఎక్కువ మంది సైన్యాన్ని సమీకరించగలిగాడని కూడా వ్రాయబడింది. ముస్లింలు వాదిఉల్-ఖురాకు చేరుకున్నప్పుడు, షురహ్బీల్ తన సోదరుడు సుదస్‌ను యాభై మంది అవిశ్వాసులతో వారిని ఎదుర్కోవడానికి పంపాడు. వారు ముస్లింలతో పోరాడారు. సుదస్ పురుషులు ఓడిపోయారు మరియు అతను కూడా చంపబడ్డాడు. తరువాత ముస్లింలు మరింత ముందుకు సాగి మౌతా ముందు ఉన్న సిరియన్ మాన్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ, సహచరులు శత్రు దళాల గుమిగూడటం మరియు వారి భారీ సంఖ్య గురించి తెలుసుకున్నారు. అంతేగాకా హెరాక్లియస్ 100,000 మంది రోమన్ సైనికులతో బాల్కాలోని మాబ్ ప్రాంతానికి వచ్చాడని మరియు వివిధ తెగల నుండి అదనంగా 100,000 మంది అరబ్బులు అతనితో చేరారని వారికి సమాచారం అందింది.

బహుశా 100,000 మందితో కూడిన ఈ సైన్యం షురహ్బీల్ సేకరించిన సైన్యం అయి ఉండవచ్చని అల్లామా జుర్కానీ రాశారు. ముస్లింలు రెండు రాత్రులు మాన్‌లో ఉండి, పరిస్థితిని ప్రతిబింబిస్తూ, చర్చించారు. కొందరు దైవ ప్రవక్త (స)కు ప్రతిదీ తెలియజేయడం కోసం లేఖ రాయాలని సూచించారు, తద్వారా ప్రవక్త (స) వారికి సహాయం చేయడానికి బలగాలను పంపవచ్చు లేదా వారు చర్య తీసుకునే వేరే సూచనను జారీ చేయవచ్చు. హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి వారిని ముందుకు సాగమని ప్రోత్సహించి, “ఓ నా ప్రజలారా!, అల్లాహ్ పై ప్రమాణం చేస్తున్నాను, మీరు ఇప్పుడు ఇష్టపడని దాని కోసమే మీరు వెతుకుతూ బయటకు వచ్చారు. మీరు బలిదానం చేయాలనే కోరికతో బయలుదేరారు. మనము మన సంఖ్యలను లేదా బలంను ఆధారం చేసుకోని శత్రువుతో పోరాడము. మన జిహాద్ సంఖ్యను లేదా బలంను చూసి నిర్ణయించబడదు. సర్వశక్తిమంతుడైన దేవుడు మమ్మల్ని గౌరవించిన ఈ నిజమైన మతం కోసం మనము శత్రువుతో పోరాడుతాము. ముందుకు సాగండి, ఎందుకంటే రెండు మంచి ఫలితాలలో ఒకటి మీ కోసం వేచి ఉంది – విజయం లేదా బలిదానం. వీటిలో ఏదీ చెడ్డ స్థానం కాదు.” సహచరులు, “దేవుని ప్రమాణం!, ఇబ్న్ రవాహ రజి నిజం మాట్లాడాడు” అని సమాధానమిచ్చారు. సహచరులు ముందుకు సాగారు. వారు తుఖూమ్ అల్-బల్కా చేరుకున్నప్పుడు, వారికి రోమన్లు మరియు అరబ్బులతో కూడిన హెరాక్లియస్ సైన్యం ఎదురుపడింది. ఈ పట్టణం మషారిఫ్ అని పిలువబడే బాల్కా పట్టణాల సముదాయంలో ఒకటి. శత్రువు దగ్గరకు వచ్చేసరికి, ముస్లింలు మౌతా అని పిలువబడే స్థావరం వైపు వెనక్కి తగ్గారు. అక్కడే సత్యం మరియు అసత్యం మధ్య యుద్ధం జరిగింది. ముస్లింలు అవిశ్వాసులతో యుద్ధానికి సిద్ధమయ్యారు. హజ్రత్ అబూ హురైరాహ్ రజి కూడ ఈ యుద్ధంలో పాల్గొన్నారు. వారు ఇలా వివరించారు: “శత్రువులు సమీపించినప్పుడు, మేము ఇంత పెద్ద సైన్యాన్ని, మరియు ఆయుధాలు, గుర్రాలు, పట్టు, బ్రోకేడ్ మరియు బంగారంతో కూడిన అద్భుతమైన సన్నాహాలను ఎప్పుడూ చూడలేదు. నా కళ్ళు మిరుమిట్లు గొలిపాయి. హజ్రత్ సాబిత్ బిన్ అర్కమా రజి నన్ను ‘అబూ హురైరా, మీరు ఇంత పెద్ద సైన్యాన్ని చూశారా?’ అని అడిగాడు. నేను, ‘అవును’ అని జవాబిచ్చాను. అందుకు సాబిత్ రజి ‘మీరు మాతో బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. మేము సంఖ్యాబలం కారణంగా విజయం సాధించలేదు.” అని అన్నారు.

ముస్లింలు బహుదైవారాధకులకు వ్యతిరేకంగా సన్నాహాలు చేశారని, వారి సైన్యం యొక్క కుడి మరియు ఎడమ విభాగాలను పర్యవేక్షించడానికి కమాండర్లను నియమించారని ఇబ్న్ ఇషాక్ నమోదు చేశారు.

హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి వీరమరణం గూర్చి ఇలా వ్రాసారు. ఇరు పక్షాలు తలపడ్డాయి. ముసల్మానులు వీరోచితముగా పోరాడినారు. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి వీరమరణం పొందే వరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇచ్చిన జెండా పట్టుకొని ధైర్యంగా పోరాడారు. తదనంతరం, హజ్రత్ జాఫర్ రజి ఇస్లామిక్ జెండాను పట్టుకుని పోరాటాన్ని కొనసాగించారు. యుద్ధం వారికి ఆటంకం కలిగించినప్పుడు, వారు తన గుర్రం షుఖ్రా నుండి దిగి, దాని కాళ్ళను నరికివేశారు. ఆపై తాను యుద్ధంలో పాల్గొనసాగాడు. చివరికి వారు కూడ వీరమరణం పొందారు.

అల్లాహ్ మార్గంలో తన గుర్రపు కాళ్ళను కోసివేసిన మొదటి ముస్లిం వ్యక్తి హజ్రత్ జాఫర్ రజి గారు.

బను ముర్రా బిన్ ఔఫ్ తెగకు చెందిన ఒక వ్యక్తి మౌతా యుద్ధంలో పాల్గొన్నాడు. అతడు ఇలా అన్నాడు, “జాఫర్ రజి తన గుర్రం షుఖ్రా నుండి దిగి, దాని కాళ్ళను కత్తిరించడం మరియు అతను వీరమరణం పొందే వరకు పోరాడడంను నేను ఇప్పటికీ చూస్తున్నట్లుగా ఉంది. ఆ సమయంలో వారు ఈ పంక్తులను పఠించారు.

యా హబ్బజల్ జన్నతు వఖ్తిరాబుహా – తయ్యిబతన్ వ బారిదన్ షరాబుహా

వర్రూము రూమున్ ఖద్ దనా అజాబుహా – కాఫిరతన్ బయీదతన్ అన్‌సాబుహా

అలయ్య ఇజ్ లా ఖయితుహా జిరాబుహా.

“అంటే, ‘వహ్, స్వర్గం మరియు దాని సామీప్యం ఎంత సంతోషకరమైనది! దాని నీరు స్వచ్ఛమైనది మరియు చల్లగా ఉంటుంది. రోమ్, ఓ రోమ్ ప్రజలారా!, మీ శిక్ష సమీపిస్తోంది. వారు అవిశ్వాసులు. వారి వంశం దూరంగా ఉన్నది. “నేను వారితో పోరాడుతున్నప్పుడు వారిని చంపడం నా బాధ్యత.” మరొక కథనంలో ఇలా గలదు. హజ్రత్ అబూ అమీర్ రజి ఇలాతెలిపారు. హజ్రత్ జాఫర్ రజి

ఆయుధాలను తమ శరీరం నిండా ధరించి శత్రువులతో యుద్ధం చేశారు. తాను అధైర్యపడతానేమోనని భయపడి, తన ఆయుధాలను పక్కనపెట్టి, శత్రువుపై తీవ్రంగా దాడి చేసి, తన ఈటెతో ధైర్యంగా పోరాడుతూ, చివరికి అమరవీరుడయ్యారు.

ఇబ్న్ హిషామ్ ఇలా వివరిస్తున్నారు. హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ రజి తన కుడి చేతితో పతాకమును పట్టుకున్నారు. ఆ చేయి తెగిపోయినప్పుడు వారు దానిని తన ఎడమ చేతితో పట్టుకున్నారు. అది కూడా తెగిపోయినప్పుడు, వారు ఆ పతాకమును తన రెండు మేచేతులతో తన ఛాతీపై నొక్కి పట్టుకున్నారు. చివరికి వారు కూడ వీరమరణం పొందారు. ఆ సమయంలో, వారికి 33 సంవత్సరాలు. ఆ రెండు చేతులకు ప్రతిఫలంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి రెండు రెక్కలను ప్రసాదించాడు, వారు వాటితో స్వర్గంలో తనకు నచ్చినట్లుగా స్వేచ్ఛగా ఎగరేవారు. ఒక రోమన్ సైనికుడు వారిపై దాడి చేసి, వారిని రెండుగా చీల్చాడని కూడా చెప్పబడింది.

ఇమాం బుఖారి మరియు ఇమాం బేహుఖిలు హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ రజిను ఆధారం చేసుకోని ఇలా తెలిపారు, "నేను ఈ యుద్ధంలో పాల్గొన్నాను. మేము హజ్రత్ జాఫర్ రజి కోసం వెతికినప్పుడు, అమరవీరులలో వారు మాకు కనిపించారు. వారి శరీరంలో ఈటెలు మరియు బాణాల గాయాలు అరవైకి పైగా ఉండడాన్ని మేము గమనించాము. మరొక కథనం ప్రకారం ఖడ్గాలు మరియు ఈటెల గాయాలు యాభై ఉన్నట్లుగా గలదు. వాటిలో ఏవీ వారి వీపు భాగంలో లేవు, అన్నీ ముందు భాగంలోనే ఉన్నాయి." హజ్రత్ జఫర్ రజి వీరమరణం పొందిన తరువాత, హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి ఇస్లామిక్ జెండాను చేత పట్టుకున్నారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి గురించి గతంలో చెప్పినట్లుగా, వారు తన గుర్రంపై ముందుకు సాగారని నమోదు చేయబడింది. హజ్రత్ జఫర్ రజి తరువాత, హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి సైన్యాధిపతి అయ్యాడు. వారు తనలో కొంత సంకోచం మరియు స్వల్ప భయాన్ని అనుభవించాడు, ఆపై ఈ క్రింది కవిత్వాన్ని చదివారు. దాని అనువాదం ఇలా గలదు. "ఓ నా ఆత్మ, నీవు ఇష్ట పూర్వకంగా లేదా బలవంతంగానైన యుద్ధభూమిలోకి ప్రవేశిస్తావని నేను ప్రమాణం చేసాను. ఒకవేళ ప్రజలు సమావేశమైతే, విల్లులు సంధిస్తే ఏమి అవుతుంది. నీవు స్వర్గంను అయిష్టపడుతున్నట్లుగా, నీవు సంకోచంతో ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను? (కవితా ద్విపదల రూపంలో, వారు వ్యక్తపరిచారు) నీవు చాలా కాలంగా సంతృప్తిగా ఉన్నావు. నీవు పాత నీటి తోలు సంచి నుండి రాలిపడే ఒక బిందువు మాత్రమే." మొత్తానికి వారు ఈ పంక్తులను చదివిన తర్వాత, తన గుర్రాన్ని దిగిపోయారు. హజ్రత్ ఇబ్న్ ఉమర్ రజి ఎముకతో కూడిన కొంత మాంసాన్ని తెచ్చి, దానిని వారికి అందించాడు. దీనితో మీరు మీ బలాన్ని సమకూర్చుకోండి అని అన్నారు. మాంసం తినడం వలన కొంత బలం చేకూరుతుంది. అది కాల్చిన మాంసం ముక్క. ఆ సమయంలో వారు క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారు ఆ మాంసం ముక్కను తీసుకొని తినడం ప్రారంభించారు. ఒకవైపు నుండి ప్రజలు ఘర్షణ పడుతున్న శబ్దాలను విన్నారు. యుద్ధం ప్రారంభమైనది. ఖడ్గాలు ఘర్షణ పడుతున్న శబ్దాలు వినపడుతున్నాయి. అప్పుడు వారు తనలో తాను ఇలా అనుకున్నారు. "నువ్వు ఇంకా ఈ లోకంలోనే ఉన్నావా?, ఆహారం తినడంలో మునిగిపోతున్నావా?. అక్కడ ప్రజలు ఖడ్గాలతో పోరాడుతున్నారు. వెంటనే వారు ఆ మాంసం ముక్కను విసిరివేసి, తన ఖడ్గాన్ని పట్టుకుని, ముందుకు దూసుకెళ్లి, ధైర్యంగా పోరాడారు. చివరికి వారు కూడ వీరమరణం పొందారు. అప్పుడు ఇస్లామిక్ జెండా పడిపోయింది. ముస్లింలు మరియు బహుదైవారాధకులు తీవ్రంగా పోరాడుతున్నారు. కొంతమంది వెనక్కి తగ్గారు. ఆ క్లిష్టమైన సమయంలో, హజ్రత్ కుతుబా బిన్ అమిర్ రజి పదే పదే ఇలా అరిచాడు. "ఓ నా ప్రజలారా! యుద్ధంలో వెన్ను చూపడం కంటే ముందుకు వెళ్ళి పోరాడటం మంచిది." ఈ విధంగా, వారు ముస్లింలను ప్రేరేపించడానికి ప్రయత్నించారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ జైద్ రజి, హజ్రత్ జాఫర్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజిలను ఒకే సమాధిలో పూడ్చిపెట్టినారు.

హజ్రత్ అబూ అమీర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ రవాహ రజి వీరమరణం పొందిన తర్వాత, ముస్లింలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరల ఇలా తెలిపారు. ఇద్దరు ముస్లింలు కలిసి ఉండడాన్ని చూడలేదు. ముస్లింలు పూర్తిగా చెల్లాచెదురైనారు. ఒక అన్సారీ వ్యక్తి పడిపోయిన పతాకమును త్వరగా తీసి, దానిని గట్టిగా నాటి, చెల్లాచెదురుగా ఉన్న ముస్లింలను తన వైపుకు సమీకరించాడని పిలిచాడు. పతాకం పైకి కనిపించిన తర్వాత ముస్లింలు అతని చుట్టూ తిరిగి గుమిగూడారు. వారి సంఖ్య పెరిగిన తర్వాత, వారు హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజిను సంప్రదించారు. అప్పుడు హజ్రత్ ఖలీద్ రజి మొదట పతాకంను తీసుకోవడానికి నిరాకరించాడు. ఇందుకు మీరే ఎక్కువ అర్హులు అని అన్నాడు. కానీ ఆ అన్సారీ అల్లాహ్ ప్రమాణం! నేను ఆ పతాకమును తమరి కోసమే తీసుకు వచ్చాను. మీకు అప్పగించడానికే తెచ్చాను అని అన్నారు. మొత్తానికి హజ్రత్ ఖలీద్ రజి నాయకత్వం, ముస్లింలు చివరికి విజయం సాధించడం, ఆ తరువాత అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విజయం యొక్క శుభవార్తను అందించడంను గూర్చిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

హజ్రత్ అబూ యుస్ర్ అన్సారీ రజి ఇలా తెలిపారు. అబ్దుల్లా బిన్ రవాహ్ రజి వీరమరణం పొందిన తర్వాత, ఆయన ఆ పతాకంను హజ్రత్ సాబిత్ బిన్ అక్రమా రజికు అప్పగించారు. అప్పుడు ఆయన తన అత్యున్నత సైనిక నైపుణ్యం కారణంగా దానిని హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజికు ఇవ్వాలని సూచించారు. అందువలన, ఆ పతాకంను హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజికు అప్పగించారు. ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెలిపారు: హజ్రత్ ఖలీద్ రజి నాయకత్వం వహించిన తర్వాత, వారు శత్రువులను ఎదుర్కొన్నారు. వారందరిని ఒక వైపుకు ఏకం అయ్యేలా చేశారు. ఆ తరువాత తమ సైన్యాన్ని మరోవైపుకు తీసుకవచ్చారు. ఇలా శత్రువులు వెనక్కి తగ్గిపోయారు. వారు ముసల్మానులను సురక్షితముగా బయటికి తీసుకవచ్చారు. ఇబ్నే ఇస్హాఖ్ తెల్పిన ప్రకారంగా చూసినచో, ఇలా దూరంగా రావడమే నిజానికి రోమన్‌ల నుండి బయట పడడం. ఎందుకనగా ముసల్మానులు రెండు లక్షల మంది రోమైన్ సైన్యంలో చిక్కుక పోయారు. అంటే ముసల్మానులు నలువైపుల నుండి ఆపదలో ఉన్నారు. ముసల్మానుల సంఖ్య కేవలం మూడు వేలు మాత్రమే. ఈ క్రమంలో చూసినచో ఈ యుద్ధానికి సహాయ, సహకారాలు, విజయం ఎక్కడో ఆలోచించండి. ఎందుకనగా శత్రువులు ముసల్మానులను నలువైపుల నుండి చుట్టు ముట్టారు. ముసల్మానులు వారి మధ్యలో ఉండిపోయారు. సాధారణముగా ఇలాంటి పరిస్థితులలో ముసల్మానులందరు వీరమరణం పొందేవారు. అలాగే జరుగుతుందని భావించారు. కాని అలా భావించడం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన శుభవార్త అల్లాహ్ మీకు విజయాన్ని ప్రసాదించును కు విరుద్ధముగా ఉ ంటుంది. మరో మాటలో చెప్పాలంటే, మీరు రక్షింపబడతారు. విజయం అనేక విభిన్న అంశాలను కలిగి ఉంటుంది. చాలా మంది చరిత్రకారులు హజ్రత్ ఖలీద్ రజి మరియు వారి సహచరులు శత్రువులతో ధైర్యంగా పోరాడారని, చివరికి వారికి ఓటమి చేకూర్చారని వ్రాసారు.

హజ్రత్ అబూ ఆమిర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఖలీద్ రజి జెండాను పట్టుకొని, శత్రువులపై తీవ్రముగా దాడి చేశారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ శత్రువులకు ఇంతకు ముందు చూడని విధంగా వినాశకరమైన ఓటమికి గురి చేశాడు. ముస్లింలు తమకు నచ్చిన విధముగా స్వేచ్ఛగా పోరాడగలిగారు.

హజ్రత్ ఖలీద్ రజి వ్యూహాత్మక ప్రతిభను మరియు యుద్ధ నేర్పును గూర్చి నొక్కి చెప్పే ఇతర కథనాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ ఖలీద్ రజి మౌతా యుద్ధంలో సైన్యాన్ని మరొకసారి పునర్వ్యవస్థీకరించి, గుర్రపు స్వారీ చేసేవారి బృందాన్ని ఎంపిక చేసుకున్నారు. ఆపై వారిని "మీరు రాత్రిపూట దక్షణ దిశలో ఉన్నటు వంటి అరేబియా ద్వీపకల్పం వైపు రహస్యంగా వెళ్లి, ముస్లిం సైన్యం వెనుకాల రోమన్ సైనికులకు కనపడని ప్రదేశంలో శిబిరం ఏర్పాటు చేయమని" ఆదేశించాడు. అంతేగాకుండా విభిన్న సైనిక బృంధాలుగా ఏర్పడి ఇస్లామీయ సైన్యం వెనక నుండి మౌతా వైపు వస్తూ చాలా బిగ్గరగా నినాదాలు చేస్తూ, మీ గుర్రాలను మట్టిలో పరిగెత్తించి, దుమ్ములేపుతూ ముస్లిం సైన్యంలో చేరిపోండి అని ఆదేశించారు. ఇలా చేయడం వెనుక గల హజ్రత్ ఖలీద్ ఉద్దేశ్యం ఏమిటంటే, శత్రువులు ముస్లింల కోసం మరిన్ని బలగాలు వస్తున్నాయని భావించడం. హజ్రత్ ఇబ్న్ ఉమర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఖలీద్ రజి సైన్యం ముందు భాగాన్ని వెనుకకు తీసుకొని వెనుక భాగంలో ఉన్నవారిని ముందు వైపుకు తీసుకు వస్తూ సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించారు. అదేవిధంగా, వారు కుడి వైపు ఉన్న సైన్యంను ఎడమ వైపుకు మరియు ఎడమ వైపు ఉన్న సైన్యంను కుడి వైపుకు తరలించారు. ఇది చూసిన శత్రువులు ఆశ్చర్యపోయారు. బహుశా ముస్లింలకు సైనిక బలం చేకూరిందని వారు భావించారు. క్రొత్త వ్యక్తులను తమ ముందు చూసినందున వారు భయాందోళనకు గురైనారు. అలా శత్రువులు ఓడిపోయారు.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ జైద్ రజి, హజ్రత్ జాఫర్ రజి, మరియు హజ్రత్ ఇబ్న్ రవాహ రజిలు వీరమరణం పొందారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు యుద్ధ భూమి నుండి ఒకరు తెలియజేయక ముందే తెలియజేశారు. ప్రవక్త (స) ఇలా తెలిపారు. "జైద్ జెండాను తీసుకున్నాడు, అమరుడయ్యాడు. తరువాత జాఫర్ దానిని తీసుకున్నాడు, అమరుడయ్యాడు. తరువాత ఇబ్న్ రవాహ దానిని తీసుకున్నాడు, అమరుడయ్యాడు" ఆ సమయంలో ప్రవక్త (స) కన్నుల నుండి కన్నీళ్లు కారుతున్నాయి. మరల ఇలా అన్నారు, "అప్పుడు అల్లాహ్ ఖడ్గాల నుండి ఒక ఖడ్గం జెండాను ఎత్తుకున్నాడు. చివరికి అల్లాహ్ వారికి విజయం ప్రసాదించాడు." ఇది బుఖారీ నుండి వచ్చిన కథనం.

హజ్రత్ అబూ ఖతద రజి ఇలా పేర్కొన్నారు. ఆ తరువాత దైవ ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం తన శుభప్రదమైన వేలును పైకెత్తి,

"ఓ అల్లాహ్! ఇది నీ ఖడ్గాల నుండి వచ్చిన ఖడ్గం మరియు నీవే ఆ ఖడ్గానికి సహాయం అందించుము" అని పలికారు.

ఆ రోజు నుండి, హజ్రత్ ఖలీద్‌రజిను సైఫుల్లా అని పిలుస్తారు, అంటే అల్లాహ్ ఖడ్గం.

ఒక కథనం ప్రకారం, ఈ యుద్ధం ఏడు రోజులు కొనసాగింది. **(సుబులుల్ హుదా వర్రిషాద్, వాల్యూం. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీలు. 147-151) (ఫుర్వాంగ్-ఎ-సిరత్, సయ్యద్ ఫజల్-ఉల్-రహ్మాన్ సాహిబ్, పేజి. 279) (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, ,,,,,హదీస్ 4206 మరియు 4262) (ఫతహుల్ బారి, ఇబ్న్ హిజ్ర్, వాల్యూం 9, పేజి 654) (ఘజ్వాయే మౌతా బష్మీల్ పేజి 328, నఫీస్ అకాడమీ కరాచి,) (షరఅ జర్కాని వాల్యూం 3, పేజి 343, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, )**

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా దీని గురించి ప్రస్తావించారు. వారు రజి ఇలా తెలిపారు: "క్రైస్తవులపై దాడికి దిగిన మొదటి ఇస్లామిక్ సైన్యం ఇదే. ఈ సైన్యం సిరియా సరిహద్దుకు చేరుకున్నప్పుడు, ఖైసర్ కూడా లక్ష మంది రోమన్ సైనికులతో పాటు అరేబియా క్రైస్తవ తెగల నుండి దాదాపు లక్ష మంది సైనికులతో వచ్చాడనే విషయం తెలిసింది. దీనితో, ముస్లింలు దారి పొడవునా శిబిరం ఏర్పాటు చేసి, ప్రవక్తకు తెలియజేయాలని భావించారు, తద్వారా ప్రవక్త (స) కోరుకుంటే, మరింత సహాయం పంపవచ్చు లేదా వారికి ఏదైనా సూచనలను తెలియజేయవచ్చు. వారు సంప్రదింపులు జరుపుతున్నప్పుడు, అబ్దుల్లా బిన్ రవాహ రజి ఉద్రేకంతో లేచి, 'ఓ ప్రజలారా, మీరు మీ ఇళ్ల నుండి దేవుని మార్గంలో అమరవీరులయ్యేందుకు బయలుదేరారు, కానీ ఇప్పుడు మీరు ఏమి చేయాలనుకుంటున్నారో దాని గురించి మీరు ఆందోళన చెందుతున్నారు' అని అన్నాడు. ఆయన ఇలా అన్నాడు, 'మనము మన సంఖ్య పరంగా, మన బలం పరంగా లేదా మా సమృద్ధి కారణంగా యుద్ధాలలో పాల్గొనలేదు. సర్వశక్తిమంతుడైన దేవుడు మన కోసం పంపిన ఈ ధర్మం కోసం మనము శత్రువుతో పోరాడాము. శత్రువు మనకంటే ఎక్కువగా ఉంటే, అది అలాగే ఉంటుంది. అంతిమంగా, మనకు ఖచ్చితంగా రెండు సద్గుణాలలో ఒకటి ఉంటుంది. మనం విజయం సాధిస్తాము లేదా దేవుని మార్గంలో అమరవీరులమవుతాము. "ఇది విన్న ప్రజలు ఇబ్న్ రవాహ రజి చెప్పింది పూర్తిగా సరైనదని, ముందుకు వెళ్ళమని ఆజ్ఞ ఇవ్వబడింది. వారు ముందుకు సాగుతుండగా, రోమన్ సైన్యం వారు వస్తున్నట్లు చూసింది. ముస్లింలు మౌతాలో తమ శ్రేణులను ఏర్పాటు చేసుకున్నారు మరియు యుద్ధం జరిగింది. కొద్దిసేపటికే, ముస్లిం కమాండర్ జైద్ బిన్ హరిస్ రజి చంపబడ్డాడు. అప్పుడు, దైవ ప్రవక్త బంధువు జాఫర్ బిన్ అబూ తాలిబ్ రజి ముస్లిం సైన్యం జెండాను పట్టుకుని సైన్యానికి నాయకత్వం వహించాడు. శత్రు శ్రేణులు ముందుకు కవాతు చేస్తున్నాయని మరియు సంఖ్య తక్కువగా ఉండటం వల్ల ముస్లింలు వారి ఒత్తిడిని తట్టుకోలేరని చూసినప్పుడు, వారు తన గుర్రం నుండి దూకి దానిని నరికివేశాడు. దీని అర్థం కనీసం అతను యుద్ధభూమి నుండి పారిపోవడానికి సిద్ధంగా లేడు. అతను పారిపోవడానికి బదులుగా మరణాన్ని స్వాగతిస్తాడు. ఇది అరబ్ ఆచారం. గుర్రం కాళ్ళను నరికివేయడం జరిగింది. తద్వారా గుర్రం సైన్య శ్రేణులలో విధ్వంసం సృష్టించకుండా ఉంటుంది. అందువల్ల, వారు దిగకుండా, వాటిని నరికివేస్తారు. కొంత సమయం తర్వాత, వారి కుడి చేయి నరికివేయబడింది. అప్పుడు వారు తన ఎడమ చేతితో జెండాను పట్టుకున్నాడు. తరువాత, అతని ఎడమ చేయి తెగిపోయింది, అప్పుడు వారు తన మోచేతులతో జెండాను తన ఛాతీకి పట్టుకుని, తాను అమరుడయ్యే వరకు యుద్ధభూమిలోనే పోరాడినారు. ఆ తరువాత, దైవ ప్రవక్త (స) సూచనల ప్రకారం, అబ్దుల్లా బిన్ రవాహ రజి జెండాను పట్టుకున్నాడు మరియు శత్రువుతో పోరాడుతూ అతను కూడా అమరుడయ్యాడు. ఆ సమయంలో, ముస్లింలు ఒకరినొకరు సంప్రదించుకుని నాయకుడిని నియమించుకునే అవకాశం లేదు, పైగా శత్రువుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ముస్లింలు యుద్ధభూమిని వదిలి పారిపోయే అవకాశం కూడ ఉండెను. కానీ, ఎవరో ప్రోత్సహించడంతో, ఖలీద్ బిన్ వలీద్ రజి జెండాను పట్టుకుని సాయంత్రం వరకు శత్రువుతో పోరాడుతూనే ఉన్నాడు.

"రెండవ రోజు, ఖలీద్ బిన్ వలీద్ రజి తన అలసిపోయిన మరియు గాయపడిన సైన్యంతో శత్రువును ఎదుర్కోవడానికి బయలుదేరాడు. అతను తెలివిగా సైన్యం ముందు భాగాన్ని వెనుకకు తరలించి, సైన్యం వెనుక భాగాన్ని ముందు వైపుకు తీసుకువచ్చాడు. అతను సైన్యం యొక్క కుడి వైపును ఎడమ వైపుకు, ఎడమ వైపును కుడి వైపుకు తరలించాడు. వారు నినాదాలు కూడా చేశారు, తమకు బలగాలు వచ్చాయని శత్రువులు నమ్మేలా చేశారు. దీని తరువాత, శత్రువు వెనక్కి తగ్గాడు మరియు ఖాలీద్ రజి ముస్లిం సైన్యాన్ని సురక్షితంగా తిరిగి తీసుక వచ్చాడు. శత్రువులు స్వయంగా వెనక్కి తగ్గారు మరియు ముస్లింలు వారిని వెంబడించలేదు." ముస్లింలు వారికి భయపడలేదు. పైగా శత్రువు స్వయంగా దూరంగా వెళ్లి వెళ్లిపోయాడు.

"అదే రోజున, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ సంఘటన గురించి దైవ ప్రవక్తకు దివ్యదర్శనం ద్వారా తెలియజేశాడు. మసీదులో అందరూ గుమిగూడాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రకటన చేశారు. ప్రవక్త (స) వేదికపైకి ఎక్కినప్పుడు, వారి కళ్ళ నుండి కన్నీళ్లు కారుతున్నాయి. వారు ఇలా అన్నారు, 'ఓ ప్రజలారా, యుద్ధానికి వెళ్ళిన సైన్యం గురించి నేను మీకు తెలియజేస్తాను. సైన్యం ఇక్కడి నుండి బయలుదేరి శత్రువుపై నిలబడింది. యుద్ధం ప్రారంభమైనప్పుడు, జైద్ మొదట చంపబడ్డాడు. కాబట్టి, మీరు జైద్ కోసం ప్రార్థించాలి.' వారు ఇలా అన్నారు, 'అప్పుడు జాఫర్ జెండాను ఎత్తుకుని శత్రువుపై దాడి చేసి, అతను కూడా అమరుడయ్యే వరకు పోరాడినాడు. కాబట్టి, మీరు అతని కోసం ప్రార్థించాలి. అప్పుడు అబ్దుల్లా బిన్ రవాహా జెండాను ఎత్తుకుని శత్రువుపై ధైర్యంగా పోరాడాడు, కానీ చివరికి అతను కూడా అమరుడయ్యాడు. కాబట్టి, మీరు అతని కోసం కూడా ప్రార్థించాలి. అప్పుడు ఖలీద్ బిన్ వలీద్ జెండాను ఎత్తుకున్నాడు. నేను అతన్ని కమాండర్‌గా నియమించలేదు, కానీ అతను తనను తాను కమాండర్‌గా నియమించుకున్నాడు. మొత్తానికి అతను సర్వశక్తిమంతుడైన దేవుని ఖడ్గాలలో ఒక ఖడ్గం.

"ఇది ఎలా జరిగిందో వివరణాత్మక కథనం ప్రస్తావించబడింది, ఇది ఒక స్నేహితుడి సూచనతో ప్రారంభించబడింది. అల్లాహ్ సహాయంతో, అతను ముస్లిం సైన్యాన్ని సురక్షితంగా తీసుకవచ్చాడు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగం కారణంగా, ఖలీద్ రజి పేరు ముస్లింలలో "సైఫుల్లా", అంటే అల్లాహ్ ఖడ్గం అని ప్రసిద్ధి చెందింది. ఖలీద్ రజి ఇస్లాంను చాలా ఆలస్యంగా స్వీకరించినందున, కొంతమంది సహచరులు, హాస్యంగా లేదా అభిప్రాయభేదాల సమయంలో, అతన్ని ఎగతాళి చేసేవారు. అలాంటి ఒక సందర్భంలో, హజ్రత్ ఖలీద్ రజి మరియు హజ్రత్ అబ్దుర్ రెహ్మాన్ బిన్ ఔఫ్ రజి మధ్య విభేదాలు తలెత్తాయి. తరువాతి వారు ఈ విషయాన్ని దైవ ప్రవక్త (స) దృష్టికి తీసుకువచ్చారు. దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: "'ఖలీద్! బదర్ కాలం నుండి ఇస్లాం ధర్మానికి సేవ చేస్తున్న ఈ వ్యక్తికి నీవు ఎందుకు బాధ కలిగిస్తున్నావు? మీరు ఉహుద్ పర్వతానికి సమానమైన బంగారాన్ని ఖర్చు చేసినా, అతను అల్లాహ్ నుండి పొందిన ప్రతిఫలాన్ని పొందలేవు. దీనికి, ఖలీద్ రజి ఇలా అన్నారు, 'ఓ అల్లాహ్ ప్రవక్త! వారు నన్ను ఎగతాళి చేస్తున్నారు, అప్పుడు నేను ఈ విధంగా స్పందించాను. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు: "'ఖలీద్‌ను ఇబ్బంది పెట్టవద్దు. (అతన్ని కూడా ఓదార్చాడు.) నిశ్చయంగా, అతను అవిశ్వాసులను నాశనం చేయడానికి అల్లాహ్ దూసిన ఖడ్గాలలో ఒకడు.' "ఈ ప్రవచనం కొన్ని సంవత్సరాల తరువాత అక్షరం పొల్లు పోకుండా నెరవేరింది. ఖలీద్ రజి తన సైన్యంతో తిరిగి వచ్చినప్పుడు, దండయాత్రలో పాల్గొనని మదీనాలోని కొంతమంది సహచరులు తిరిగి వస్తున్న సైన్యాన్ని పారిపోయినవారుగా పేర్కొనడం ప్రారంభించారు, వారు తిరిగి వచ్చే బదులు చివరి శ్వాస వరకు పోరాడి ఉండాలని సూచించారు. అయితే, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు: "'వారు పారిపోయేవారు కాదు, నిజానికి వారు శత్రువుపై దాడి చేయడానికి పదే పదే తిరిగి వచ్చే యోధులు.' "ఈ విధంగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిరియా ప్రాంతంలో జరగబోయే యుద్ధాల గురించి కూడా ప్రవచించారు." **(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీలు. 334-336)** మొత్తానికి ఖలీద్ బిన్ వలీద్ రజి వాస్తవానికి అసాధారణ సైనిక పరాక్రమాన్ని ప్రదర్శించాడు.

ఒక సందర్భంలో, జెండాకు ఇవ్వబడే గౌరవం మరియు మర్యాద అనే అంశాన్ని ప్రస్తావిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: జాతులు తమ జెండాలను అత్యంత గౌరవంగా భావిస్తాయి. కొన్నిసార్లు, వారు శత్రువుల జెండాను స్వాధీనం చేసుకోవడానికి అపారమైన త్యాగాలు చేస్తారు మరియు అదేవిధంగా, వారు తమ స్వంత జెండాలను రక్షించుకోవడానికి గొప్ప త్యాగాలు చేస్తారు. ఇది షిర్క్ గా పరిగణించబడదు. వాస్తవానికి, ఒక కొడుకు తన తండ్రి కంటే ఎత్తులో కూర్చోవడంను ప్రజలు అగౌరవంగా భావించుతారు. ఎందుకంటే, సింబాలిక్ పరంగా, ఇది తండ్రికి అగౌరవాన్ని చూపుతోంది – అదేవిధంగా, జాతుల సింబాలిక్ భాషలో, జెండాను స్వాధీనం చేసుకోవడం అనేది ఒక దేశం యొక్క గౌరవం మరియు మర్యాదను తొక్కడాన్ని సూచిస్తుంది. అందువల్ల, జాతులు తమ జెండాను శత్రువుల చేతుల్లో పడనివ్వకుండా తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉంటాయి." దీని ప్రకారం, ఖుద్దాం-ఉల్-అహ్మదీయలో, లివా-ఎ-అహ్మదీయత్ యొక్క భద్రత మరియు పవిత్రతను కాపడడానికి ఖుద్దాంను నియమించే వ్యవస్థ స్థాపించబడింది. మొత్తానికి వారు ఇలా వ్రాసారు. "ఒక జాతి ప్రజల హృదయాలలో తమ జెండా గౌరవం స్థిరపడినప్పుడు, వారు దాని రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సంకోచం లేకుండా సిద్ధంగా ఉంటారు – ఎందుకంటే ఆ సమయంలో, విషయం కేవలం ఒక చిన్న వస్త్రం లేదా చెక్క

ముక్కకు సంబంధించినది కాదు, ఆ సమయంలో జాతి గౌరవం వారి ముందు జెండా రూపంలో ఉంటుంది. మరల వారు రజి ఇలా తెలిపారు. “నేను చాలా సందర్భాలలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సహచరులలో కూడా, మనకు అలాంటి ఉదాహరణలు కనిపిస్తాయని వివరించాను. ఒక యుద్ధంలో, ఒక ముస్లిం కమాండర్ ఇస్లామిక్ జెండాను పట్టుకున్నాడు. ఆ రోజుల్లో, జెండాలు చాలా సరళంగా ఉండేవి - ఒక సాధారణ కర్రకు కట్టిన నల్లటి వస్త్రం. అయితే అది ఆ సాధారణ నల్లటి వస్త్రమైనా లేదా సాధారణ చెక్క ముక్క అయినా, వాస్తవానికి, ఆ సమయంలో దానిని దేశ గౌరవంగా భావించడం జరుగుతుంది. ఆ జెండా విలువైనదా? లేక సాధారణమైనదా? అని చూడబడదు. ఆ జెండాను కాపాడడంలోనే జాతి గౌరవం ఉన్నదని ఆ సమయంలో పరిగణించబడుతుంది. ఏదేమైనా, ఆ యుద్ధంలో, యుద్ధం జరుగుతున్న క్రైస్తవులు, ముఖ్యంగా ముస్లిం జెండా ఉన్న స్థానంపై తమ దాడిని కేంద్రీకరించారు. మౌతా యుద్ధంలో హజ్రత్ జాఫర్ రజి జెండాను మోస్తున్నాడు. శత్రువు దాడి చేసినప్పుడు, అతని ఒక చేయి తెగిపోయింది. అతను వెంటనే తన మరో చేత్తో జెండాను పట్టుకున్నాడు. జెండా ఇంకా నిలిచి ఉండటం గమనించిన శత్రువు మరోసారి దాడి చేసి, తన రెండవ చేతిని కూడా నరికివేశాడు. అయినప్పటికీ, హజ్రత్ జాఫర్ రజి దానిని పట్టుకున్నాడు జెండాను మోచేతి  మధ్య చాతికి అదిమి పట్టుకున్నాడు. ఉంచాడు (దీని గురించి కథనాలలో కూడా ప్రస్తావించబడింది). జెండాను మోచేతుల ఎక్కువసేపు పట్టుకోలేకపోవడంతో, ముస్లింలలో ఎవరో ఒకరు ముందుకు వచ్చి జెండాను పట్టుకోవాలని అతను కేకలు వేశాడు. అతను ఇలా అన్నాడు: ఓ ముస్లింలారా! ఇస్లాం జెండాను కింద పడనివ్వకండి!’ “అది చెక్క కర్రకు కట్టిన వస్త్రం ముక్క అయినప్పటికీ, దానిని ‘ఇస్లాం జెండా’ అని పిలిచేవారు. ఇది సాధారణ వస్త్రంతో తయారు చేసిన జెండా అయినప్పటికీ, అది ఇస్లాం జెండా. అందువల్ల, దాని రక్షణ ముఖ్యమైనది. కాబట్టి, మరొక కమాండర్ ముందుకు వచ్చి దానిని పట్టుకున్నాడు.” నా అభిప్రాయం ప్రకారం.” హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, “హజ్రత్ ఖలీద్ రజి కాదు, మరొక సహచరుడు ముందుకు వచ్చి జెండాను పట్టుకున్నాడని నేను భావిస్తున్నాను (ముందు చెప్పినట్లుగా), ఆ తరువాత దానిని హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజికు ఇచ్చారు.

“కాబట్టి, గమనించండి: ఇది కేవలం వస్త్రం  ముక్క మరియు చెక్క ముక్క. ఇస్లాం దృష్టిలో అట్టి వస్త్రానికి లేదా కర్రకు  ఎటువంటి ప్రాముఖ్యత లేదు. అయితే, ఇవి ఒక జాతి యొక్క గౌరవాన్ని సూచిస్తాయి కాబట్టి, ఇస్లాం వాటిని గౌరవించకుండా నిషేధించదు. అందువలన, ఖాలిద్ బిన్ వలీద్ ఆ పతాకంను పట్టుకొని ‘ఇది ఇస్లాం జెండా’ దానిని పడనివ్వకండి.’అని పేర్కొన్నాడు. మరియు “ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కూడా ఆయన చెప్పిన దానికి అయిష్టతను ప్రదర్శించలేదు. నిజానికి, కొన్ని సందర్భాలలో, స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి వారి ప్రాధాన్యతను  నొక్కి చెబుతూ ఇలా అనేవారు. “‘ఈ జెండాను ఎవరు తీసుకుంటారు?’ కాబట్టి, కొన్ని యుద్ధాల సమయంలో, ‘ఈ జెండాను దాని గౌరవాన్ని నిలబెట్టే వ్యక్తికి నేను అప్పగిస్తాను’ అని ప్రవక్త (స) అనేవారు. అలాంటి క్షణాల్లో, ఇస్లామిక్ జెండాను పట్టుకునే అధికారాన్ని సంపాదించడానికి సహచరులు ఒకరితో ఒకరు పోటీ పడేవారు.”

**(జుమా ప్రసంగం 23 అక్టోబర్ 1924, ఖుత్బాత్-ఎ-మహ్మూద్, వాల్యూమ్. 23, పేజీలు 471-473)**

మొత్తానికి ఈ కథనాల ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది.

ప్రపంచం యొక్క సాధారణ స్థితి కోసం ప్రార్థనల కోసం నేను నిరంతరం గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా, పాకిస్తాన్ మరియు భారతదేశంలో ప్రస్తుత పరిస్థితుల కోసం ప్రార్థించండి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అన్యాయాలను అంతం చేయుగాకా! అణచివేతకు గురైన వారిని రక్షించుగాకా! మరియు ప్రభుత్వాలకు జ్ఞానం ప్రసాదించుగాకా!. తద్వారా వారు యుద్ధం వైపు ముందుకు సాగడానికి బదులుగా, శాంతి మరియు సయోధ్య ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు మరియు అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించవచ్చు. అదేవిధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అంతర్జాతీయ సంస్థలను, ఈ రోజుల్లో వారి నుండి న్యాయం కోరడం కష్టమే అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి న్యాయం చేసే సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!. రెండు దేశాల మధ్య పరిష్కారాన్ని సులభతరం చేయడంలో ఇరుపక్షాలతో పరస్పరం మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్న దేశాలు నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి కూడా అల్లాహ్  వీలు కల్పించుగాకా!.

పాకిస్తాన్ వైపు నుండి, కనీసం, కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటనతో వారికి ఎటువంటి సంబంధం లేదని స్థిరంగా చెప్పబడుతోంది - వారి మంత్రులు తరచుగా పునరుద్ఘాటిస్తున్నారు. అనుమానాలు ఉంటే, సాయుధ పోరాటానికి దిగకుండా, ఐక్యరాజ్యసమితి సంస్థల ద్వారా సరైన దర్యాప్తు నిర్వహించాలని వారు వాదిస్తున్నారు.

భారత ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూల విధానాన్ని అవలంబించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రెండు వైపులా జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!. యుద్ధం ప్రారంభమైనచో దాని ఫలితంగా రెండు వైపులా నష్టం జరుగుతుంది. సైనికులు మాత్రమే చనిపోరు, అమాయక పౌరులు మరియు అణచివేతకు గురైనవారు కూడా ఇటువంటి విధ్వంసానికి అనవసర బాధితులుగా మారతారు. నేటి యుద్ధాలలో మనం చూస్తున్నది ఇదే. ఏదేమైనా, ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురవుతున్న వారందరి కోసం ప్రార్థించండి. ప్రపంచం విధ్వంసం అంచున ఉన్నట్లు కనిపిస్తోంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే దానిని నాశనం నుండి రక్షించగలడు - మరియు మానవాళి సర్వశక్తిమంతుడైన దేవుని ముందు మనస్ఫూర్తిగా మోకరిల్లినప్పుడే అది సాధ్యమవుతుంది. అల్లాహ్ వారికి దీన్ని చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా! మరియు ఆయన మనల్ని కూడా ప్రార్థించేలా చేయునుగాకా!.

ఇప్పుడు, జుమా ప్రసంగం తర్వాత, ఒక అమరవీరుడి జనాజ నమాజ్ చదివించుతాను.

రఫీక్ అహ్మద్ సాహిబ్ కుమారుడు, ముహమ్మద్ ఆసిఫ్ సాహిబ్ గారు భులైర్ జిల్లాలోని కసూర్ నివాసి.  అహ్మదీయత్ వ్యతిరేకులు ఏప్రిల్ 24న అతన్ని కాల్చి చంపారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారు వీరమరణం పొందునాటికి వార్తి వయస్సు 19 సంవత్సరాలు. అతను ఒక యువకుడు.

వివరాల ప్రకారం, సంఘటన జరిగిన రోజు, ముహమ్మద్ ఆసిఫ్ సాహిబ్ గ్రామం వెలుపల ఉన్న ఒక దుకాణం నుండి కొన్ని గృహోపకరణాలు కొనడానికి రాత్రి 10:45 గంటలకు అహ్మదీ పొరుగున ఉన్న అస్నాన్ అహ్మద్ సాహిబ్‌తో మోటార్‌బైక్‌పై బయలుదేరాడు. గ్రామ దుకాణదారులు బహిష్కరణ విధించారు మరియు అందువల్ల వారు వస్తువులు కొనడానికి గ్రామం బయటికి వెళ్ళవలసి వచ్చింది. వారు ఇంటి నుండి దాదాపు 100 మీటర్ల దూరంలో ఉన్నప్పుడు, అప్పటికే వారి కోసం వేచి ఉన్న ప్రత్యర్థులు వారిపై కాల్పులు జరిపారు. బుల్లెట్ ముహమ్మద్ ఆసిఫ్ సాహిబ్ కుడి భుజానికి వెనుక నుండి తగిలి నేరుగా దూసుకుపోయింది, అయితే మరొకటి ఖాదీమ్, అస్నాన్ అహ్మద్ సాహిబ్ ఎడమ కాలుకు తగలడంతో కాలు దెబ్బతింది. సంఘటన తర్వాత కూడా, దుండగులు భయభ్రాంతులు  వ్యాప్తి చేయడానికి కాల్పులు జరపడం కొనసాగించారు. గాయపడినప్పటికీ,  మన ఖుద్దాం ఇద్దరూ ధైర్యం మరియు సహసాన్ని ప్రదర్శించారు. వారు అక్కడి నుండి మోటార్ సైకిల్‌పై  తప్పించుకోగలిగారు, కానీ కొంత దూరం ప్రయాణించిన తర్వాత కిందపడిపోయారు. వారు తమ మోటార్ సైకిల్‌ను నడుపుతూనే ఉన్నారు.

కొంత సమయం తరువాత పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో, దుండగులు కాల్పులు జరపడం కొనసాగించారు, దీని ఫలితంగా వారు వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయారు. పోలీసులు అక్కడికి చేరుకునేసరికి, ఆసిఫ్ సాహిబ్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే చాలా రక్తం పోయడంతో, అతను ఆసుపత్రికి చేరుకునే సమయానికి, ముహమ్మద్ ఆసిఫ్ సాహిబ్ ప్రాణాలను విడిచారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

కసూర్ జిల్లాలోని ఫూల్ నగర్‌లోని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటనపై కేసు దాఖలు చేయబడింది. అయితే, నివేదికలు దాఖలు చేసిన తర్వాత, పరిస్థితి అలాగే ఉంది. వారు ఎటువంటి చర్య తీసుకోలేదు.  కానీ దర్యాప్తు ఎలా జరుగుతుందో చూద్దాం. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. అల్లాహ్ దయవల్ల, పాదంలో కాల్చబడిన అస్నాన్ అహ్మద్ సాహిబ్ చికిత్స పొందిన తర్వాత కోలుకున్నాడు.

గత మూడు సంవత్సరాలుగా, కసూర్ జిల్లా అయిన భులైర్‌లో శత్రుత్వం మరియు వ్యతిరేకత బాగా పెరిగింది. జమాత్‌లోని వివిధ సభ్యులపై అనేక నిరాధారమైన కేసులు దాఖలు చేయబడ్డాయి మరియు చాలా మంది దాడులు మరియు హింసకు లక్ష్యంగా చేసుకున్నారు. మరణించిన అహ్మదీల సమాధుల శిలాఫలకాలపై  నుండి ఖురాన్ సూక్తులను మరియు కలిమా తొలగించారు. గ్రామంలో, అహ్మదీలకు వ్యతిరేకంగా పూర్తి బహిష్కరణ విధించారు. దుకాణాల నుండి కిరాణా సామాగ్రి మొదలైనవి కొనడంపై నిషేధంతో పాటు, నీటి వడపోత ప్లాంట్ నుండి నీటిని పొందడంపై కూడా నిషేధం ఉంది. పిల్లలు పాఠశాలకు వెళ్ళేటప్పుడు మరియు తిరిగి వచ్చేటప్పుడు  వేధింపులకు గురవుతున్నారు. అక్కడ ప్రబలంగా ఉన్న పరిస్థితులు ఇవే.

తన ముత్తాత, గౌరవనీయులైన ముహమ్మద్ దిన్ సాహిబ్ ద్వారా మృతుడి కుటుంబంలోకి  అహ్మదీయత్ ప్రవేశించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కాని శుభప్రదమైన ఖిలాఫత్  కాలంలో 1934లో జల్సా సలానా సందర్భంగా ఖాదియన్‌కు ప్రయాణించినప్పుడు బైఅత్ చేసిన భాగ్యం వారికి లభించింది.

అమరవీరుడి తాత పేరు ముహమ్మద్ యాకూబ్ సాహిబ్.

మృతుడు తన తల్లిదండ్రుల ఏకైక కుమారుడు. ఆయన ప్రశాంత స్వభావాన్ని కలిగి ఉండేవారు మరియు చాలా ధైర్యవంతుడు, సహనశీలుడు. ఆయన అందరితో ప్రేమ మరియు కరుణతో కూడిన సంబంధాలను కల్గి ఉండేవారు. ఆయన రోజువారీ ఐదు ప్రార్థనలను క్రమం తప్పకుండా చదివేవారు. మరియు జమాత్‌కు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండేవారు. జమాత్ ఆధ్వర్యంలో నిర్వహించబడే క్రీడా పోటీలపై ఆయన ఆసక్తిని కనబరిచేవారు. మరియు ఇటీవల జిల్లా స్థాయి పోటీలో మొదటి స్థానాన్ని పొందారు. గుండె జబ్బు గల తన తల్లి సంరక్షణ బాధ్యతలను మృతుడు పూర్తిగా తీసుకున్నారు. ఆయన తల్లి తనకు ఎప్పుడూ అవిధేయత చూపని అత్యంత విధేయుడైన కొడుకు అని చెప్పారు. ఆయన బంధువులు మరియు సన్నిహితులందరి పట్ల దయ మరియు ఆప్యాయత కలిగి ఉండేవారు.

అతని సోదరి జాహిదా రఫీక్ తన సోదరుడు అందరి పట్ల చాలా శ్రద్ధగలవాడని చెబుతుంది. అతను చాలా ప్రేమగల మరియు కరుణామయుడైన సోదరుడు. అతనికి వీరమరణం పొందాలనే బలమైన కోరిక ఉండేది, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ కోరికను నెరవేర్చాడు. అతను వీరమరణం పొందడానికి మూడు రోజుల ముందు, ఆమెకు ఒక కల వచ్చింది, అందులో తన సోదరుడు కాల్చి చంపబడ్డాడు. మరుసటి రోజు, ఆమె అతని క్షేమం గురించి విచారించడానికి అతనికి ఫోన్ చేసింది. అతను వీరమరణం పొందిన రోజున, ఆమె మళ్ళీ అతని గురించి తెలుసుకోవడానికి ఫోన్ చేసింది. అతను బిజీగా ఉన్నాడని, కాబట్టి సంభాషణ క్లుప్తంగా సాగిందని ఆమే తెలిపింది. అయితే రాత్రిపూట మాట్లాడుకుంటామని ఆమెకు తన సోదరుడు చెప్పాడు. కానీ ఆ సంభాషణ ఎప్పుడూ ఫలించలేదని, ఎందుకంటే అతను అదే రోజు అమరవీరుడయ్యాడని మరియు సర్వశక్తిమంతుడైన అల్లాను కలిశాడని ఆమె పేర్కొంది.

కల కారణంగా, ఆమె తన సోదరుడి గురించి చాలా ఆందోళన చెందిందని ఆమె పేర్కొంది. ఆమె నాకు ఒక లేఖ రాసే పనిలో ఉంది మరియు అతని కోసం ప్రార్థనలు చేయమని లేఖలో కూడా రాసింది. "నేను కలలో అతన్ని కాల్చి చంపినట్లు చూశాను" అనే వాక్యానికి చేరుకున్నప్పుడు, ఆ క్షణంలోనే, తన సోదరుడికి వీరమరణం లభించిందనే వార్త తనకు అందిందని ఆమె చెప్పింది. వీరమరణం పొందు సమయానికి, మృతుడు కసూర్ జిల్లాలోని ఖుద్దాం-ఉల్-అహ్మదియ్యకు చెందిన మజ్లిస్-ఎ-అమిలా సభ్యుడిగా పనిచేస్తున్నాడు. ఆయన నాజీమ్ తహ్‌రీక్-ఎ-జాదిద్. స్థానిక జమాత్‌లో ఖుద్దాం-ఉల్-అహ్మదియ్యకు చెందిన నాయబ్ ఖైద్‌గా, అలాగే నజీమ్ అత్ఫాల్‌గా సేవ చేసే అవకాశం కూడా ఆయనకు లభించింది.

మృతుడికి జ్ఞాపకార్థంగా అతని తల్లిదండ్రులు మరియు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.

భులైర్ జమాత్ అధ్యక్షుడు నిసార్ అహ్మద్ సాహిబ్ ఇలా అంటున్నాడు: "దివంగత అమరవీరుడు అసాధారణ లక్షణాలను కలిగి ఉన్నాడు మరియు అద్భుతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. అతను జమాత్ యొక్క గౌరవప్రదమైన, మృదువైన స్వభావాన్ని కలిగిన సేవకుడు, ఖిలాఫత్ పట్ల అత్యంత అంకితభావం మరియు విధేయతను కల్గి ఉండడాన్ని నేను చూశాను. అతను తన ప్రార్థనలు మరియు ఆర్థిక విరాళాలలో క్రమం తప్పకుండా పాల్గొనేవాడు మరియు శ్రమదానం, మానవ సేవ కార్యక్రమాలలో మరియు భద్రతా విధుల్లో ఆదర్శప్రాయంగా ఉండేవాడు - నిజానికి, అతను అన్ని రంగంలోనూ రాణించాడు మరియు జమాత్ పనిలో చురుకుగా పాల్గొన్నాడు. అతను తన తల్లిదండ్రులకు విధిగా సేవ చేశాడు మరియు సాధ్యమైన విధంగా వారిని చూసుకున్నాడు."

ము'అల్లిమ్ అయిన తారిక్ అహ్మద్ సాహిబ్ ఇలా అంటున్నాడు: "ఆ అమరవీరుడు అసాధారణ లక్షణాలు కలిగిన యువకుడు. అతని ఇంట్లో టెలివిజన్ లేదు, కానీ అతను తన ఫోన్‌లో జుమా ప్రసంగాన్ని క్రమం తప్పకుండా వినేవాడు, లేదా మిషన్ హౌస్‌కి వచ్చి నా నివాసంలో వినేవాడు. ఏదైనా జమాత్ డ్యూటీకి పిలిచినప్పుడల్లా, అతను వెంటనే హాజరయ్యేవాడు మరియు ప్రతి డ్యూటీని గొప్ప బాధ్యతతో నిర్వర్తించేవాడు. జమాత్ అతిథులకు సేవ చేయడంలో అతను అత్యంత ఆసక్తిగా ఉండేవాడు."

అల్లాహ్ ఆ అమరవీరున్ని కరుణించుగాకా!, అతని స్థాయిని పెంచు గాకా!. అతని కుటుంబానికి ధైర్యాన్ని మరియు సహనాన్ని ప్రసాదించుగాకా!.

పాకిస్తాన్‌లో జమాత్‌కు వ్యతిరేకంగా ఇటువంటి ఉగ్రవాద మరియు వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి ధైర్యం పెరుగుతోంది. అల్లాహ్ వారిని పట్టుకోవడానికి త్వరగా మార్గాలను ఏర్పాటు చేయుగాకా!. ఆమీన్.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఏ కోణంలో నుండి చూసిన కూడ అది అందచందాలతో మరియు ఆకర్షణీయములతో నిండి ఉంటుంది. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభోపేతమైన వ్యక్తిత్వంను గూర్చి అల్లాహ్ తాలాయే తన ఆస్థానం నుండి **ల ఖద్ కాన లకుం ఫీ రసూలిల్లాహి ఉస్‌వతున్ హసనత** (అహ్‌జాబ్:22) అనగా నిశ్చయముగా మీ కొరకు అల్లాహ్ ప్రవక్తలో మంచి ఆదర్శమున్నది.

హుజూర్ (స) గారి శుభప్రదమైన వ్యక్తిత్వం అన్ని రకాల మానవ ధర్మాలు మరియు పరిపూర్ణతల సమ్మేళముగా, అన్ని విధాల అసమానమైన మరియు ఐక్యత కల్గినదిగా చెప్పుకోవచ్చును. హుజూర్ (స) జీవితంను గూర్చి ఖుర్‌ఆన్ షరీఫ్ **వ ఇన్నక లఅలా ఖుల్‌ఖిన్ అజీమ్** (ఖలమ్:5) అనగా నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావమును కల్గినవాడవు అని ఎంతో అద్భుతమైన సాక్ష్యాన్ని ఇచ్చింది. హుజూర్ (స) గారి సుగుణాలను గూర్చి మరియు సంపూర్ణ జీవనం గూర్చి ఈ ఆకాశ గ్రంథ సాక్ష్యము కంటే గొప్పగా మరే మానవుడు కూడ వర్ణించలేడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత భాగస్వామి అయిన హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారు కూడ "అల్లాహ్ ప్రీతికి అనుగుణంగానే హుజూర్ (స) గారు ప్రతి పని చేసేవారు. అల్లాహ్ ఆగ్రహానికి గురిచేయునట్టి ప్రతి పని నుండి హుజూర్ (స) దూరం ఉండేవారు" అని సాక్ష్యాన్ని ఇచ్చారు.

(నవాదురుల్ ఉసూల్ ఫి అహ్‌దీసు ర్రసూ హకీం తిర్మిజి, సంపుటి 4, పుట 215, దారుల్ జీల్ బెహ్‌రూత్)

హజ్రత్ ఆయిషా రజి గారి ప్రత్యక్ష సాక్ష్యపు సారంశమేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలు ఖుర్‌ఆన్‌కు అనుగుణముగా ఉండేవి. దీని అర్థం ఈ విధముగా ఉండవచ్చును.

**మొదటిది:** ఖుర్‌ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడిన సుగుణాలన్నింటికి మరియు విశ్వాసపు వివిధ స్వభావాలన్నింటికి ప్రతిరూపం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వం. ఈ కారణం చేతనే ఖుర్‌ఆన్ యొక్క సుగుణవంతమైన బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ హుజూర్ (స) ఎంతో గొప్ప అందమైన ఆచరణాత్మక ఆదర్శమును ప్రదర్శించారు. అందుకే అట్టి ఆదర్శమును ఖుర్‌ఆన్ కరీం చాలా గొప్ప ఆదర్శము అని నిర్ధారించినది.

**రెండవది:** ఖుర్‌ఆన్ కరీంలో ఇవ్వబడిన ఆదేశాలన్నింటిని హుజూర్ (స) పాటించి చూపారు. కావున ఒక విధముగా చెప్పదలచినచో హుజూర్ (స) నడుస్తున్న ఖుర్‌ఆన్‌కు ప్రతిరూపం.

ఖుర్‌ఆన్ షరీఫ్ అనేక చోట్ల హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు అనేక కోణాలను గూర్చి ఎంతో అందమైన ఒరవడిలో ప్రస్తావించింది. వాటిలో హుజూర్ (స) గారి లక్షణాలు, అలవాట్లు, విధానాలు, ఉన్నతమైన వ్యవహార శైలి వంటి అసంఖ్యా ఆంశాలను ప్రస్తావించింది. అవి హుజూర్ (స) దేవుని దాసుల హక్కులను చెల్లించు బాధ్యతతో కూడిన సున్నిత అంశాలే కావచ్చును, రోజువారి కార్యక్రమాలు, పనులు కావచ్చును, ఆరాధనలు కావచ్చును లేదా ప్రచార బాధ్యతలను నెరవేర్చడం కావచ్చును లేక హుజూర్ (స) గారి పవిత్రమైన సుగుణాలే కావచ్చును. మొత్తానికి జీవిత చరిత్రకు సంబంధించిన ఎన్నో అమూల్యమైన అంశాలను సంక్షిప్తముగా, వివరణాత్మకముగా ఖుర్‌ఆన్ కరీం ప్రస్తావించింది. అలా ముహమ్మదియ్య సమాజానికి ఒక సంపూర్ణమైన ఆదర్శమును అనుగ్రహించింది.

మానవుని జీవితం రెండు భాగాలలో విభజించవచ్చును. ఒకటి దేవుని హక్కులను చెల్లించు భాగం. రెండవది దేవుని దాసుల హక్కులను చెల్లించు భాగం. ఈ రెండు బాధ్యతలు ఎంత గొప్పగా, అద్భుతముగా నెరవేర్చడం జరుగుతుందో, అంతే అద్భుతముగా మానవుని జీవితం కూడ సంపూర్ణముగా మరియు అద్వితీయముగా ఉంటుంది. కావున రండి! ప్రవక్తల నాయకుడైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవనంను ఖుర్‌ఆన్ కరీం దృష్ట్యా చూద్దాం. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

**లఖద్ జాఅకుమ్ రసూలున్ మ్మిన్ అన్‌ఫుసికుమ్ అజీజున్ అలైహి మా అనిత్తుమ్ హరీసున్ అలైకుమ్ బిల్ ముఉమినీన ర ఊఫు ర్రహీమ్** (తౌబహ్:128) అనగా నిశ్చయముగా మీలో నుండే మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చేను. మీరు బాధలను భరించినచో అతనికి చాలా కష్టము కలుగును. అతడు మీ (మేలు కొరకు) ఆశపడును. విశ్వాసుల కొరకు అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి.

అల్లాహ్ తాలా తన ఉనికిని తన విశిష్టకార్యరూపాల ద్వారా బహిర్గతం చేస్తాడు అనే విషయం మన అందరికి తెలుసు. పైగా విశ్వాసులు కూడ తన విశిష్టతలను అలవర్చుకోవాలని, తన వలే వ్యవహరించాలని , తన సుగుణాలను అలవర్చుకోవాలని, అప్పుడే మీరు నా నిజమైన దాసులు అనబడుతారని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. అల్లాహ్ తాలా పేర్కొన్నటు వంటి ఇట్టి ఉన్నతమైన సుగుణాలకు ప్రతికగా కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండ మరెవరు లేరనుటలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకనగా హుజూర్ (స) గారే అల్లాహ్ తాలా యొక్క అతి ప్రియమైన దాసుడు. వారి (స) తేజస్సు వలనే ఈ ప్రపంచం అనుగ్రహించబడింది, అనుగ్రహించబడుతుంది. ఇన్నా అల్లాహ్ ప్రజలందరు

తమ సృష్టి కర్తనుగుర్తించు వారకు ఈ అనుగ్రహం ఇలాగే అనుగ్రహించబడుతూనే ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన ఉనికిని గూర్చి ఒక రూపాన్ని ఇలా వెల్లడించారు. వారు (అ) ఇలా తెలిపారు:

"తమ ఉనికి ద్వారా, తమ సుగుణాల ద్వారా, తమ నడవడిక ద్వారా, తమ ఆచారవ్యవహారాల ద్వారా, నదుల వలే ఉప్పొంగుతున్న తమ ఆధ్యాత్మిక మరియు పరిశుద్ధ శక్తుల ద్వారా సంపూర్ణ మహత్యముల ఉదాహరణను విజ్ఞాపరంగా, కార్యరూపంగా, సత్యవంతముగా, నిలకడ రూపంలో ప్రదర్శించిన గొప్ప మహోన్నత మానవతావాది. అందుకే పరిపూర్ణ మానవుడిగా పిలువబడ్డారు...... అందరి కంటే ఎక్కువ సంపూర్ణత గలవారు, పరిపూర్ణ మానవులు, సంపూర్ణ ప్రవక్త, పరిపూర్ణ శుభములతో అవతరించి, ఆధ్యాత్మిక అవతరణ మరియు సమీకృతల వలన ప్రపంచంలో మొదటి ప్రళయాన్ని సృష్టించి నిర్జీవంగా పడి ఉన్న ఒక ప్రపంచాన్ని తమ అవతరణతో సజీవంగా మార్చిన" ఆ ప్రళయదినమేమిటి? మృతులను సజీవులుగా మార్చడం " ఆ శుభప్రదమైన ప్రవక్త, హజ్రత్ ఖాతముల్ అన్బియా, పవిత్రుల నాయకులు, సందేశహరుల అధినాయకులు, ప్రవక్తలందరికి మహోన్నతులు గౌరవనీయులైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఓనా ప్రియమైన దైవమా! మా అభిమాన ప్రవక్తపై దరూద్‌లు మరియు కరుణను ఈ సృష్టి ప్రారంభమైననాటి నుండి నేటి వరకు మరెవరిపై పంపనంతగా పంపుము. ..... అల్లాహుమ్మ సల్లి వసల్లిమ్ వ బారిక్ అలైహి వ ఆలిహీ అస్‌హాబిహీ అజ్మయీన్ (అత్మామే హుజ్జత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

మరల ఇలా తెలిపారు. " సత్పురుషులు, సజ్జనులు, సాధుసంతులను అభిమానించుము, దుష్టులు, దుర్మార్గులను మన్నించుము అని మనకు ఖుర్‌ఆన్ బోధనలు పాఠాలను నేర్పుచున్నాయి. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **అజీజున్ అలైహి మా అనత్తుం హరీసున్ అలైకుం (తౌబహ్: 128)** అనగా ఓ అవిశ్వాసులారా! ఈ ప్రవక్త ఎంతటి కరుణామయుడనగా, మీ బాధలను, దు:ఖాలను చూసి తట్టుకోలేడు. మీరు అట్టి విపత్తుల నుండి బయటపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. " (నూరుల్ ఖుర్‌ఆన్ సంఖ్య 2, రూహానీ ఖజాయిన్ సంపుటి 9, పుట 433)

## దేవుని హక్కులను చెల్లించుట...

ఒకవేళ మనం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక జీవితంపై దృష్టి కేంద్రీకరించినచో హుజూర్ (స) గారి వ్యవహారశైలి ఈ కోణంలో అసాధారణమైన ఉదాహరణ అని చెప్పుకోవచ్చును. ప్రత్యేకించి ఒకవేళ దేవుని హక్కులను చెల్లించు అంశంను గూర్చి ప్రస్తావించదలచినచో హుజూర్ (స) గారి పావనమైన జీవితంను గూర్చి హుజూర్ (స) గారి మాటలలోనే ఎంతో అందమైన విధముగా ఖుర్‌ఆన్ కరీం ఒక చిత్రాన్ని గీసి చూపించింది. అనగా ఇన్న సలాతీవ నుసుకీ వ మహ్‌యాయ వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (అన్‌ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము! నా ప్రార్థనలు, నా త్యాగాలు, నా జీవితం, నా మరణం అన్నియు ఆ సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కొరకే అంకితం.

మరొక చోట ఇలా గలదు: ఇన్న రబ్బక యఅలము అన్నక తఖూము అద్‌నా మిన్ సులుస యిల్లయిలి వ నిస్‌ఫహూ వ సులుసహు (ముజమ్మిల్:21) అనగా ఓ ముహమ్మద్ (స)! నీవు రాత్రివేళలలో కొన్నిసార్లు మూడింటిలో రెండు భాగాలు, కొన్నిసార్లు సగం రాత్రి, మరికొన్ని సార్లు మూడింటిలో ఒక భాగం నమాజ్ సల్పడం కోసం నిలబడుతున్నావు అని నీ దైవానికి తెలుసు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్‌లో ఇలా పేర్కొన్నారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మొత్తం దైవాభిమానంలోనే లీనమై ఉన్నట్లుగా మనకు కనిపిస్తుంది. సమాజ పరంగా చాలా పెద్ద పెద్ద బాధ్యతలు ఉన్నప్పటికి రాత్రింభవళ్ళు వారు (స) ప్రార్థనలలోనే గడిపేవారు. అర్థ రాత్రి గడిచిన తరువాత వారు (స) నమాజ్ కోసం మేల్కొనేవారు, ఉదయం వరకు నమాజ్‌లు చేస్తూనే ఉండేవారు. ఈ క్రమంలో కొన్నిసార్లు హుజూర్ (స) పాదాలు ఉబ్బిపోయేవి. హుజూర్ (స)ను ఆ స్థితిలో చూసిన వారు హుజూర్ (స)పై జాలిపడేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒకసారి నేను అలాంటి స్థితిని చూసియే హుజూర్ (స)తో "ఓ రసూలుల్లాహ్ ! మీరు ముందు నుండే అల్లాహ్ సామీప్యంను పొందినవారు. అయినా కూడ మీరు మీ ప్రాణాలను ఎందుకింతగా బాధించుకుంటున్నారు?." అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) " ఓ ఆయిషా (రజి) **అఫలా అకూన అబ్‌దన్ షకూర** నీవు చెప్పినట్లుగా నేను అల్లాహ్ సామీప్యంను పొందాను ఇది సత్యమే. కాని అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో నాకు ఆ సామీప్యపు భాగ్యాన్ని కల్పించాడు. పొందాను. అలాంటప్పుడు నాకు సాధ్యమైనంత వరకు నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుకోవడం నా బాధ్యత కాదా?. చివరికి ఉపకారంకు ప్రతిఫలంగానే కృతజ్ఞతలు చూపించడం జరుగుతుంది" అని సమాధానం ఇచ్చారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 382)

## దైవాభిమానం:-

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు ప్రతిక్షణం దైవాభిమానంతోనే నిండి ఉన్నట్లుగా కనిపిస్తుంది. హుజూర్ (స)కు ఉన్నటు వంటి అట్టి అభిమానంకు అల్లాహ్ తాలా ఎంతగొప్ప స్థాయిని అనుగ్రహించాడు అనగా హుజూర్ (స)ను అనుసరించడం వలనే రాబోవు రోజులలో అల్లాహ్ అభిమానంను పొందుటకు మార్గంగా నిర్దేశించాడు.

ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బూనల్లాహ ఫత్తబిఊని యుహ్‌బిబ్‌కుల్లాహు (ఆలే ఇమ్రాన్:33) అనగా నీవిట్లనుము... నీవిట్లనుము ఒకవేళ మీరు అల్లాహ్ ప్రేమను పొందాలనుకున్నచో నన్ను అనుసరించండి. (ఫలితముగా) అతడు ( కూడ) మిమ్ములను ప్రేమిస్తాడు.

విధేయతతో కూడిన ప్రవక్తుత్వ మార్గంను అవలంభించు వారికి ప్రవక్తలు, సత్యవంతులు, అమరులు, సత్పురుషుల స్థాయి లభించునని ఖుర్‌ఆన్ కరీం శుభవార్తలను అందించింది. మరి కొందరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలలో (హదీస్‌లలో) బనీఇస్రాయీలలకు చెందిన ప్రవక్తలుగా, సంఘసంస్కర్తలుగా, మసీహ్ మరియు మహ్దీ వంటి నామములతో పిలువడం జరిగింది. ఈ క్రమంలో విధేయతతో కూడిన ప్రవక్తుత్వ మార్గంను అవలంభిస్తూ చాయ ప్రవక్తగా పేరు పొందిన ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియశిష్యుడు, వీరాభిమాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేటి కాలంలో దైవాభిమానపు అట్టి నిప్పు రవ్వలను ఎగిసిపడే అగ్ని కణాలలా చేశారు. దైవాభిమానపు అట్టి వ్యవహారాన్ని సులభతరం చేస్తూ ఇలా తెలిపారు.

"ఆ సంపద తీసుకొను యోగ్యమైనది. ఇందుకై ప్రాణాలు అర్పించ వలసి వచ్చినను. ఈ ముత్యం కొనుగోలుచేయు యోగ్యమైనది. ఇందుకై ఉనికి మొత్తాన్ని కోల్పోయినను సరి. "

(కిస్తి నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 21)

## దైవసందేశపు ప్రచార కర్తగా:-

ప్రవక్తకు ఉన్నటు వంటి అత్యంత ప్రధానమైన బాధ్యతలలో ఒకటి దైవ సందేశాన్ని ప్రచారం చేస్తూ, ఏకేశ్వరారాధనను స్థాపించడం. ప్రపంచంలో వచ్చినటు వంటి ప్రవక్తలందరు మానవులందరిని ఏకేశ్వరుడైన అల్లాహ్‌వైపు ఆహ్వానిస్తూ వచ్చారు. ఆ క్రమంలో అతనినే ఆరాధించాలని, అతని సుగుణాలన్నింటిని విశ్వసించాలని తెలిపారు.

మన ప్రియతమ నాయకులు, భక్తిశీలురు అయినా సయ్యదినా హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అసాధారణమైన, అద్వితీయమైన విధానంలో ఎంతో అద్భుతముగా దైవ సందేశాన్ని ప్రచారం చేశారు. హుజూర్ (స) అవతరణకంటే ముందు ఉన్నటు వంటి ప్రపంచాన్ని చూసినచో అట్టి స్థితిగతులను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ **జహరల్ ఫసాదు ఫిల్ బర్రి వల్ బహ్‌ర** అనే రూపంలో చిత్రీకరించింది. ఆ ప్రపంచంలో అనేకానేక చెడులున్నాయి. అక్కడ ఉన్నటు వంటి అన్నిటికంటే పెద్ద చెడు ఏమిటనగా ఆనాటి ప్రజలు వందల సంఖ్యలో విగ్రహాలను పూజించేవారు. అలాంటి పరిస్థితులను గూర్చియే ఖుర్‌ఆన్ మజీద్‌లో వవజదక జాల్లాన్ ఫహద (జుహ) అనగా వారి (హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ) హృదయం వారి (స) జాతి ప్రజల పట్ల ఉన్న ప్రేమాభిమానాల వలన తల్లడిల్లిపోయేది. అందుకే అల్లాహ్ తాలా వారి(స)ని వారి జాతి ప్రజల కోసం సంస్కరణ కర్తగా ఎన్నుకున్నాడు.

కాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశాన్ని చేరవేయు క్రమంలో ఎదుర్కొన్న కష్టాలు, బాధలు ఎవరికి తెలియనివి కావు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నెమ్మది నెమ్మదిగా అల్లాహ్ తాలా ఆదేశానుసారం తమ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన కొద్ది వ్యతిరేకతతో కూడిన జ్వాలలు ఎగిసిపడసాగాయి. ఫలితముగా హుజూర్ (స) మరియు హుజూర్ (స) గారి కుటుంబ సభ్యులు 3 సంవత్సరాల వరకు అబూతాలిబ్ పేరుగల లోయలో తలదాచుకోవలసి వచ్చింది. చాలా సంవత్సరాల తరువాత అనగా ప్రవక్తుత్వ 10వ సంవత్సరంలో అత్యంత భయంకరమైన ఆ కట్టడి నుండి బయటికి రావడం జరిగింది. ఆ తరువాత నుండి హుజూర్ (స) మక్కాను విడిచి ఇతర ప్రాంతాల ప్రజలకు ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) తాయిఫ్ వైపు ప్రయాణం చేశారు. కాని ఆ తాయిఫ్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సంభవించిన అతి భయంకరమైన, సిగ్గుమాలిన ఘటనలను గూర్చి తెలియని ముస్లింలు ఎవరైన ఉన్నారా?. ఇంతటి భయానక ఘటన చోటు చేసుకున్నా కూడ హుజూర్ (స) ఎంతో నిలకడగానే ఉన్నారు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి**

గౌ॥ సభాధ్యక్షులు గౌరవనీయులైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి" అని మీరు ఇప్పటికే విన్నారు. అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతి ప్రకారము ఎప్పుడైనా ఒక అవతారపురుషున్ని, ప్రవక్తను పంపినప్పుడు ఎంతో బలహీన, దీన స్థితిలో అతను అవతరించును. ప్రవక్త, అతనిని నమ్మినవారు తమ ఆధ్యాత్మిక ప్రయాణమును చాలా పీడిత స్థితిలో ప్రారంభిస్తారు. ప్రపంచము వారిని హింసించును, బాధ పెట్టును, ఇలా వారి ప్రాపంచిక జీవితమును చాలా కఠినతరం చేయును. నలు వైపుల నుండి వారిని బాధలకు గురి చేయును. వారు అవమానమును ఎదుర్కొంటారు. బెదిరింపులకు గురవుతారు. హీనులుగా భావించబడుతారు. అతడు తనను పంపించిన అల్లాహ్ పేరును వ్యాపింపజేయుటకు, అతని సహాయముతోనే తన గమ్యము వైపు వెళ్తుండును. అల్లాహ్ అతని హస్తమును పట్టుకొని అతనికి అతనిని విశ్వసించినవారికి ధైర్యము కల్పిస్తాడు. అతని సత్య నిదర్శనముగా భయపడకు అని చెప్తాడు.

అనగా అల్లాహ్‌ను అతని ప్రవక్తను వ్యతిరేకించు వారు నిశ్చయముగా నీచులలో గణింపబడుదురు. "నేను, నా ప్రవక్తలు గెలుపొందుదురని" అల్లాహ్ నిర్ణయించి వున్నాడు. అల్లాహ్ నిశ్చయముగా బలవంతుడు. శక్తిమంతుడు.

(అల్ ముజిదలహ్:21-22)

అల్లాహ్ తఆలా తన అవతారాపురుషులకు ధీమా కల్పిస్తు ఇట్లనెను.

అనగా మా నిర్ణయము మా దాసులు అనగా ప్రవక్తల కొరకు ముందే జరిగి వున్నది. (అదేమనగా) వారికి సహాయము చేయబడును. మా సైన్యమే (విశ్వాసుల పక్షము) జయము పొందును.

(అస్సాఫాత్:172-174)

సారాంశమేమనగా సందేశహరులందరు ఎంతో బలహీన స్థితిలో అవతరిస్తారు. అనంతరం ఆయా బలహీనుల సత్య సంకేతము ఏమగుననగా అన్ని రకాల బాధలను భరిస్తుంటారు కాని సహనమును కోల్పోరు. ప్రవక్తకు అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించును. అనగా శాంతిచిత్తులై ప్రార్థనలు (నమాజ్) చేయుచూ సహాయ్యమును అర్థింపుము. నిజమునకు వినయశీలురకే ఇది సాధ్యము.

(అల్ బఖరహ్:46)

ఇంకా ఇట్లు దుఆ నేర్పించెను.

అనగా 'ఓ మా ప్రభువు! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుతున్న పోరాటము నందు మాకు సహాయమునందించుము.

(అల్ బఖరహ్:46)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు నుండి అనగా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి వారి సల్లం వరకు ఈ దైవ పద్ధతిని అవలంభించడం జరిగింది. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి అనుచరులు అతి పీడిత జీవితము గడిపినారని ఇస్లాం చరిత్ర సాక్ష్యముగా వున్నది. వారి సమాజ హక్కులు హరించబడెను. వారు ఇండ్ల నుండి వెల్లగొట్టబడిరి. వారికి హత్యా బెదిరింపులు ఇవ్వబడెను. వారిలో అనేక మంది హతమార్చబడిరి. ఈ హత్యోదంతం అనేక సంవత్సరములు కొనసాగెను. ముస్లిములు సహనము వహించి, దుఆలో అల్లాహ్ సహాయము కోరిరి. ఈ పీడితుల గొప్పతనము ఏమనగా హింసలు, దౌర్జన్యములు భరించి తీవ్ర ఇబ్బందులకు గురైనను వారికి అల్లాహ్ విజయము ప్రసాదించినప్పుడు వీరు తమ శత్రువులను క్షమిస్తారు. ఇదే సత్యమునకు అద్భుత సంకేతము.

గౌ॥ శ్రోతలారా! ఇదే దేవుని పద్ధతి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులు ఈ కాలపు మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర కాలములో కూడ కొనసాగెను. వారి అలైహిస్సలాం ఈ శుభకర కాలములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే ఇట్లు భవిష్యవాణీలు చేసిరి. వారి కాలము కూడ ఇబ్బందులతో మొదలగును, వారి కాలపు దురదృష్టవంతులైన వ్యతిరేకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులతో వ్యవహరించిన విధంగానే వారితో వ్యతహరింతురు. దీని గురించి ప్రపంచ నాయకులు, మహిమలు నేటికి కొనసాగుతున్న హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. ఇస్రాయీల్ సంతతివారు 72 వర్గములలో విభజించుకొనిరి. నా పక్షము 73 వర్గములలో విభజించుకొనును. ఒక్కటి తప్ప మిగతావన్ని నరకములో పడును. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒక్కదాని లక్షణము ఉమిటి? అని ప్రజలు అడిగిరి. వారిట్లు బదులిచ్చిరి. దాని లక్షణము ఏమనగా నా ఆరంభ పరిస్థితి, నా అనుచరుల పరిస్థితి వలె వారి స్థితి వుండును. నేను, నా అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొన్నాము. అలాగే వాగ్దత్త మసీహ్, అతని అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొందురు.

మహా గొప్ప పుణ్యాత్ములు హజ్రత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి రహ్మతుల్లాహ్ అలైహి ఇట్లు వ్రాసిరి. **ఇజా ఖరజ హాజల్ ఇమాముల్ మహ్దియ్యు లమ్ యకుల్లహు ఆదావున్ ఇల్లల్ ఫుఖహాఅ ఖాస్సతన్** అనగా ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించినప్పుడు అతని కాలములో విద్యావంతులు ప్రత్యేకంగా అతనికి శత్రువులుగా మారుదురు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ కాలములో భవిష్యవాణి ప్రకారము వారి బంధువుల నుండి ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా మౌల్వీలు అతిఘోరంగా వారికి వ్యతిరేకులుగా మారిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులలో వారి చిన్నాన వరుస సోదరులు మిర్జా నిజాముద్దీన్, మిర్జా ఇమాముద్దీన్ వారికి బద్ధ శత్రువులుగా మారి ఇట్లనేవారు. వారు (అ) నవూజుబిల్లాహ్ దుకాణము తెరుచుకున్నారు. కొన్ని సార్లు వారు వారి (అ) ఇంటి వైపు ముఖము పెట్టి రాత్రంతా తిట్టుటకు ఒకరిని నియమించేది. ఒక సారి ఇటువంటి వ్యక్తి గురించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పాపం! రాత్రంతా తిట్టి తిట్టి అలసిపోయాడు. కొంత భోజనము పంపండి. సుబహానల్లాహ్! తమ యజమాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లో వీరి (అ) ప్రవర్తనలు ఎంతో గొప్పగా వుండెను. ఖాదియాన్‌లో వారి బంధువులతో పాటు అహ్మదియేతరులు, ముస్లిమేతరులు కూడ తీవ్ర వ్యతిరేకత, బద్ధ శత్రుత్వము నెరిపేవారు. ఒకసారి హజ్రత్ అహ్మద్ నూర్ కాబ్లీ గారిట్లు వేడుకొనిరి. హుజూర్! శత్రువులు చాలా ఇబ్బంది పెడుతున్నారు, దూషిస్తున్నారు. ఎదురించుటకు మాకు మీరు అనుమతి ఇవ్వండి. బదులుగా వారు (అ) ఇట్లనిరి. సహనము పాటించండి. సహనమును ఎన్నడు వీడకండి. సహనము వహించలేనిచో కాబుల్‌కు వెళ్లిపోండి. అడ్డగా గోడ నిర్మించి వారి (అ) దారిని అడ్డుకొనిరి. తద్వారా వారికి, వారి అనుచరులకు తీవ్ర ఇబ్బంది కలిగెను. వాజ్యము మోపబడెను. హుజూర్ అలైహిస్సలాం వాజ్యము గెలిచిరి. మీరు వారితో నష్టపరిహారము వసూలు చేసుకోగలరని చెప్పబడగా హుజూర్ వారిని క్షమించిరి. ఇది బంధువుల స్థితి. రెండవ వైపు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ మొత్తం భారత దేశములో పర్యటించి 200 మంది మౌల్వీలతో ఫత్వాలు సమకూర్చి నవూజుబిల్లాహ్ వారు (అ) అవిశ్వాసులు, దజ్జాల్, వారి వెనుక నమాజ్ ఆమోదించబడదని, వారికి సలాం చేయుట లేదా మాట్లాడుట, సామాజిక సంప్రదింపులు నెరుపుట అధర్మమని తీర్పు వెల్లడించెను.

దీని ఫలితముగా మొత్తం భారత దేశములో వ్యతిరేకత తూఫాన్ వీచెను. అహ్మదీయులు దండించబడుతుండిరి, వారి ఆస్తులను దోచుకుంటుండిరి. తుదకు కొందరిని హతమార్చిరి. వీరిలో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు అమరులు, హజ్రత్ మౌలానా అబ్దుల్లతీఫ్ గారల అమరులై అహ్మదియ్యత్ ఆకాశములో ప్రకాశిస్తున్న నక్షత్రములుగా మారిరి.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ఒక వైపు వ్యతిరేకత ఎదురవుతున్నను మరో వైపు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా జమాఅత్ అభివృద్ధి గురించి వార్తలు అందింస్తుండెను. వారికి గొప్ప విజయముల శుభవార్తలు అందింస్తుండెను. వారికి శుభవార్తనిస్తు అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

"నువ్వు ఓటమికి గురైన అనగా బాహ్యారూపంలో ఓటిమికి గురైన తర్వాత విజయుడగుదువు. నీకు శుభము జరుగును. నీవు మోయలేని భారమును మొత్తం మేము దించివేయుదుము. నీ వ్యక్తిత్వము, నీ గౌరవము, నీ ప్రతిష్టను అల్లాహ్ తఆలా వ్యాపింపజేయదలచెను. అల్లాహ్ తఆలా నీ ముఖమును ప్రత్యక్ష పరచును. నీ నీడ పొడిగించబడును. ఒక హెచ్చరించువాడు ప్రపంచములో అవతరించెను. ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ తఆలా అతనిని ఆమోదించి, పెద్ద దాడులతో అతని సత్యమును బహిర్గతపరచును. త్వరగా అతనికి ఒక పెద్ద దేశమును అందించును.... నిధులు అతని కొరకు తెరువబడును....నేను నీకు భూ అంచుల వరకు గౌరవముతో ఖ్యాతిని ప్రసాదింతును. మేము నిన్ను మసీహ్ ఇబ్నె మర్యమ్‌గా చేసితిమి."

(తజ్కిరహ్:148-149)

గౌ॥ శ్రోతలారా! ఈ మహా అద్భుత భవిష్యవాణీల మేరకు ఆకాశ విజయముల పరంపర హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలములోనే మొదలైనది. వారు 1884వ సం॥లో బరాహీనె అహ్మదియ్యాహ్ రచించినప్పుడు మొత్తం దేశములో అది ప్రశంసలు అందుకున్నది, దాని ద్వారా ఇస్లాం గౌరవము, స్థాయి ప్రత్యక్షం కావడం మొదలైనది. వ్యతిరేకులు సైతం ఇట్లనిరి. వారు బరాహీనె అహ్మదియ్యాహ్ ద్వారా ఇస్లాంకు గొప్ప సేవలందించారు. 1400 సం॥లలో దానికి సాటి లేదు. 1891వ సం॥లో దైవాదేశము, సువార్తవాణి ప్రకారము మసీహ్, మహ్దీ అని ప్రకటించినప్పుడు తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. అప్పటి ప్రముఖ మౌల్వీలలో ఒకరైన మౌల్వీ నజీర్ హుసేన్ ఢిల్వీ, మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ, ముహమ్మద్ బషీర్ గారు చర్చలు జరిపారు. మౌల్వీలు పవిత్ర ఖుర్ఆన్, హదీస్ నుండి వారు మసీహ్ జీవించి వున్నారని నిరూపించలేక పోయారు. ఈ గొప్ప విజయము ఇప్పటికి కొనసాగుతుంది. ఇప్పుడైతే మౌల్వీలు మసీహ్ బ్రతికి ఉన్నారనే అంశమున మాట్లాడానికే జంకుతారు. ప్రస్తుతం మసీహ్ మరణము, ఖత్మె నబువ్వత్, వాగ్దాత్త మసీహ్ సత్యము లాంటి అంశముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసుల నుండి నిదర్శనములు ఇవ్వలేక తిట్ల పురాణంతోనే సరిపెట్టు కుంటున్నారు. పవిత్ర ఖుర్ఆన్ స్పష్టంగా ఇట్లు తెలిపెను.

అనగా వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా చూచుచు (పరిహసించుచుందురు) (నిరాకరించు) దాసులపై విచారము.

(యాసీన్:31)

1891వ సం॥లోనే జల్సా సాలానా (వార్షిక సభ)కు పునాది వేసి అల్లాహ్ తఆలా తెలిపిన ప్రకారం ఇట్లు ప్రకటించిరి.

"ఈ సభను సాధారణ సభల వలె భావించకండి. సత్యమును బలపర్చుటకు, ఇస్లాం కలిమా విజయము కొరకు దీనికి పునాది వేయబడెను. దీని పునాది రాయిని అల్లాహ్ తఆలా స్వహస్తముచే పెట్టెను. దీని కొరకు జాతులను సిద్ధము చేశాడు. అవి త్వరలోనే వచ్చి ఇందులో ప్రవేశించును. ఎందుకనగా ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పని. అతనికి ఏదియును అసాధ్యము కాదు."

(ఇష్తిహార్ 7 డిసంబర్ 1891)

అప్పుడు మొదటి సభలో 70 మంది పాల్గొనిరి. శత్రువులు వారిపై ఫత్వాలు జారి చేయించి ముస్లిములను వారితో కలవకుండా చేస్తూ వారి బైఅత్ చేయకుండా నిలువరించిరి. అటువంటి శత్రువులందరు ఘోరంగా విఫలమైరి. ఖాదియాన్‌లో రాకపోకలు అధికమయ్యెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ మొదటి సంవత్సరం మొదటి వార్షిక సభలో మూడు వేల మంది పాల్గొనిరి. అలాగే ఖిలాఫవత్ కాలములో జల్సా సాలానా అలంకరణలు అన్ని విధాలా పెరుగుతూ పోయినవి. సభ ప్రేక్షకుల సంఖ్య వందలు, వేల నుండి లక్షల వరకు చేరెను. ప్రపంచములోని పాతిక దేశాల ప్రతినిధులు పాల్గొనసాగిరి. మేధావులైన అహ్మదియేతరులు, ముస్లిమేతరులు, రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు ఇందులో పాల్గొనడం, ఇందుకు తమ సందేశములు పంపడం తమకు గర్వ కారణంగా భావించసాగిరి. ప్రతి మతమును ప్రేమ, ఆప్యాయత, శాంతి కొరకు పిలుపునిచ్చేందుకు ఒక వేదిక లభించినది. ఇచట కులమతాలు, ప్రాంతాలకతీతంగా ప్రతి ఒక్కరు తమ శాంతియుతత సందేశమును అందిస్తారు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఈ సభ ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచ నలుమూలలో సైతం తిలకించ బడుతుంది. ప్రపంచములోని అనేక భాషలలో దీని ప్రత్యక్ష అనువాదము చేయబడుతుంది. 2021వ అనగా ఇదే సంవత్సరంలో జరిగిన ఇంగ్లాండ్ వార్షిక సభలో ఒక విచిత్ర దృశ్యము కనిపించెను. వివిధ దేశములలో వార్షిక సభను తిలకించేవారు పరస్పరం తమను తాము దర్శించుకోగలిగారు. దీని ద్వారా గత ధర్మమూర్తుల ఈ భవిష్యవాణి పూర్తి అయినది. **ఇన్నల్ ముమిన ఫీ జమానిన్ అల్‌ఖాయిము వహువ మినల్ మష్‌రిఖి లియరా అఖాహుల్లజీ ఫిల్ మగ్రిబి వకజా అల్లజీ ఫిల్ మగ్రిబి యరా అఖాహు అల్లజీ ఫిల్ మష్‌రిఖి.** (బహారుల్ అన్వార్ షేఖ్ ముహమ్మద్ బాఖిర్ అల్‌మజ్లిసి బాబ్ 27 పుట 441) అనగా ఇమామ్ మహ్దీ కాలములో ఒక విశ్వాసి తూర్పులో వున్నను అతడు పడమరలో వున్న తన సోదరుణ్ణి చూడగలడు. ఇలాగే పడమరలో వున్న వ్యక్తి తూర్పులో వున్న తన సోదరుణ్ణి చూడగలడు.

ఇలాగే ఇట్లు కూడ చెప్పిరి. **యునాదీ మునాదిన్ మినస్సమాయి బిఇస్మిల్ మహ్దీ ఫయస్‌మవు మినల్ మష్‌రిఖి వమినల్ మగ్రిబి హత్తా లా యబ్ఖా రాఖిదున్ ఇల్లస్‌తైఖజ** (అఖ్దద్దురి ఫిల్ అఖ్బారిల్ మున్తజిర్ అల్ ఫస్లుస్సాలిస్ పుట 171 ముద్రణ ఉర్దన్) అనగా మహ్దీ నామమున పిలిచేవాడు పిలుచును. అతని పిలుపు తూర్పు, పడమరలో ప్రతి వ్యక్తి వినును. తుదకు నిద్రిస్తున్న ప్రతి ఒక్కరు నిద్ర లేచును.

ఇంతేకాక ఈ సభ బైఅత్ ద్వారా మొత్తం ప్రపంచ ఆత్మలను ఐక్యత హారములో పొదుగుతున్నది. ఈ విషయము గురించి హజ్రత్ షాహ్ రఫీవుద్దీన్ గారి భవిష్యవాణి ఇట్లు గలదు. ఇమామ్ మహ్దీ కాలములో బైఅత్ చేయబడుతున్నప్పుడు **హాజా ఖలీఫతుల్లాహిల్ మహ్దియ్యి ఫస్‌మవూ లహూ వఅతీవూ** అనగా ఈ మహ్దీ ఖలీఫతుల్లాహ్. అతనిని అంగీకరించండి. అతని విధేయత వహించండి. (ఖియామత్ నామ పుట 4) వార్షిక సభ సత్యము, వాగ్దత్త మసీహ్ విజయమునకు బైఅత్ దృశ్యము ఒక అద్భుత నిదర్శనము.

కావున వార్షిక సభ సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సత్యము, అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతిలో ఒక పునాది రాయిగా గలదు. అనంతరం 1894వ సం॥లో అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో మాత్రమే ఇమామ్ మహ్దీ గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము సూర్య చంద్ర గ్రహణ సంకేతమును ప్రత్యక్షపరచెను. తద్వారా సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక అద్వితీయ సంకేతముగా బహిర్గత పరచెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఆకాశ సాక్ష్యముగా సూర్యుని వలె మెరుస్తూ వారి సత్యమును నిరూపించెను. కాని ప్రజలు ఈ ఆకాశ సాక్ష్యముతో ప్రయోజనము పొందనప్పుడు గత దైవ గ్రంథముల భవిష్యవాణీల ఆధారంగా ఇమామ్ మహ్దీ కాలములో మమహ్మారి (ప్లేగు వ్యాధి) వ్యాపించవలసి వుండెను. 1898వ సం॥లో హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలాతో వార్త అందుకొని మహమ్మారి గురించి భవిష్యవాణి చేసిరి. ఈ భవిష్యవాణి గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో సైతం ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీని గురించి భవిష్యవాణి చేశారు. పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నమల్ అధ్యాయపు సూక్తి

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహాదీస్ బోధనలు | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

83లో ఇట్లు ప్రస్తావన గలదు.

అనగా వారి నాశనపు భవిష్యత్ వాణి పూర్తి అయినపుడు మేము వారి కొరకు భూమి నుండి ఒక పురుగును పుట్టిం తుము. మానవులు మా సంకేతములను విశ్వసింప నందు వలన అది వారిని కాటేయును.

(అన్నమల్:83)

హదీసులో ఇట్లు వ్రాసి వున్నది. ఇమామ్ కాలమును గుర్తించు సంకేతము ఏమనగా అప్పుడు తీవ్ర మహమ్మారి వ్యాపించును. ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కంటే ముందు రెండు రకాల మరణములు సంభవించును. అనగా ఎర్రటి మృత్యువు, తెల్లటి మృత్యువు. ఎర్రటి మృత్యువు అనగా యుద్ధములు. తెల్లటి మృత్యువు అనగా మహమ్మారి. ఇది ఎంత తీవ్రంగా ప్రబలుననగా ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. (బహారుల్ అన్వార్ పుట 156 ఇక్మాలుద్దీన్ ముద్రణ అల్‌హైదర్ అన్నజఫ్)

కావున ఈ భవిష్యవాణీల ఆధారంగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సువార్తవాణి దర్పణంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో భారత దేశములో భయంకరమైన మహమ్మారి ప్రబలినది. ఇందులో లక్షలాది మంది మృత్యువువాత పడ్డారు. కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా ఇట్లు సమాచార మందించెను. నీ నాలుగు గోడల మధ్య వున్నవారు టీకా వేసుకోకున్నను మహమ్మారి నుండి రక్షించబడు దురు. అనంతరం అల్లాహ్ తఆలా ప్రపంచానికి ఒక మహిమ చూపెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశములో లేదా వారి అలైహిస్సలాం అనుచరులలో ఒక్క వ్యక్తి కూడ మృతి చెందలేదు. దీనికి భిన్నంగా వారి విరోధులైన ఉలమాలు వారి అలైహిస్సలాంను అవమానపరిచేవారు అనేక మంది మహమ్మారి బారిన పడి మృతి చెందారు. హుజూర్ అలైహిస్సలాం మసీహ్, మహ్దీగా ప్రకటించుకొనిరి, వారి అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము మహమ్మారి వ్యాపించినది, వారి అలైహిస్సలాం భవిష్యవాణి మేరకు వారి ప్రహరీలో వున్న వారందరు అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో సురక్షితంగా వుండిరి. ఈ సమయంలో తండోపదంతండాలుగా ప్రజలు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినట్లు ప్రపంచము సాక్ష్యముగా వున్నది. ఇలా మహమ్మారి కూడ వారి అలైహిస్సలాం అద్భుత ప్రగతికి ఒక సంకేతముగా నిలిచెను.

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శు భకరమైన హయాంలో వారు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి కొరకు చేసిన భవిష్యవాణీలలో ఒకటి అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ గురించి గలదు. దీనిని ప్రస్తావిస్తు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం అల్ వసియ్యత్ పుస్తకములో ఇట్లనిరి.

"మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉంటుంది. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్యా**లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను, నీ అనుయాయులు గల ఈ సంఘానికి ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెల్పినాడు." (అల్ వసియ్యత్:పుట 8)

దీని ప్రకారము 1908 మే 27వ తేదీన అహ్మదియ్యాహ్ జమాఅత్‌లో ఖిలాఫత్ (ఉత్తరాధికారిత్వము) ప్రారంభమై ఇప్పటికి 113 సంవత్సరములు గడుస్తున్నవి. అహ్మదియ్యాహ్ జమాఅత్ ఖిలాఫత్ ద్వారా ఎంత వేగంగా అభివృద్ధి చెందినదనగా ప్రపంచములో మరెక్కడ ఇందుకు ఉదాహరణ లభించదని ప్రజలు సాక్షులుగా వున్నారు.

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు."**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

అహ్మదియ్యత్ ఖాదియాన్ నుండి బయలు దేరి నేడు ప్రపంచ పటములోని 213 దేశములలో వ్యాపించినది. ఈ విషయమును హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వార్షిక సభ ఇంగ్లాండ్ 2019లో ప్రసంగించిన సందర్భంగా జమాఅత్ ప్రగతిని ప్రస్తావిస్తు తెలియజేశారు. 2018-2019 వరకు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రపంచములోని 213 దేశములలో వ్యాపించినది. హుజూర్ వివరిస్తు ఇట్లు తెలిపారు. ఇప్పటి వరకు యు.ఎన్.ఓ.లో 195 దేశములు ప్రాతినిథ్యము వహిస్తున్నాయి. ఇవి కాక ఇంకా కొన్ని దేశములు వున్నాయి. కాని వాటికి యు.ఎన్.ఓ.లో ప్రాతినిథ్యము లేదు. అయినను అవి ఒక దేశముగా తమ ఉనికిని కొనసాగిస్తున్నాయి. ఇంకా హుజూర్ ఇట్లనిరి. 1984వ సం॥ నుండి ఇప్పటి వరకు 121 దేశములలో జమాఅత్ వ్యాపించినది. ఈ రకంగా 1889 వ సం॥ నుండి 1984వ సం॥ వరకు కేవలం 92 దేశములలో జమాఅత్ వ్యాపించగా ప్రస్థానము తర్వాత కేవలం 37 సం॥లలో 121 దేశములలో జమాఅత్ స్థిరంగా ఏర్పడినది. కావున హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా అందించిన విజయ భవిష్యవాణీలు సత్యమైనవని, అవి నిర్ణీత సమయములో పూర్తి అయినవని, వారి సత్యమునకు ఇవి ప్రకాశిస్తున్న సంకేతములని ఈ అఖండ విజయము స్పష్టము చేస్తున్నది.

దీనికి తోడు హుజూరె అన్వర్ తాజా అనగా 2021వ సం॥ వార్షిక సభ సందర్భమున ఒక్క సంవత్సరంలో జమాఅత్‌కు లభించిన ఆశ్చర్యకర ప్రగతి వివరములను తెలియజేశారు. అది వారి అలైహిస్సలాం సత్యము, అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ సత్యమునకు గట్టి సాక్ష్యముగా నిలిచెను. మన ఇమామ్ మహ్దీ అవతరణ గురించి, వారి విజయము గురించి మన నాయకులు, ఆదర్శమూర్తులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణీలు కూడ నిజమేనని ఈ విజయము ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అఖ్దస్ కేవలం ఒక్క సంవత్సరంలోని అభివృద్ధిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఒక్క సంవత్సరంలో 403 క్రొత్త జమాఅత్‌లు స్థాపించబడినవి. 829 చోట్ల మొదటి సారి జమాఅత్ ప్రారంభమైనది. 211 మస్జిదులు నిర్మించబడినవి. 92 దేశములలో 384 పుస్తకములు, లీఫ్ లెట్స్ 39 భాషలలో ముద్రించబడినవి. 129 నూతన ప్రచార కేంద్రములు స్థాపించబడినవి. ప్రపంచములోని 102 దేశములలో జమాఅత్ వ్యాసములు ప్రచురించబడినవి. 90 దేశముల గ్రంథాలయములలో పుస్తకములు పెట్టించబడినవి. 1970 పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. 103 దేశములలో 69 లక్షల కంటే అధిక లీఫ్‌లెట్స్ పంచి పెట్టబడినవి.

అల్‌హందులిల్లాహ్! ప్రస్తుతం ఎమ్.టి.ఏ. 8 చానళ్లు ప్రసారమగుతున్నవి. 24 గంటలు ప్రపంచములోని 17 భాషలలో ఇస్లామ్ కార్యక్రమాలు ప్రసారమగుతున్నవి. వీటి ద్వారా లక్షల మంది ప్రయోజనము పొందుతున్నారు.

27 రేడియో స్టేషన్లు నడుస్తున్నవి. పుస్తక శిబిరములను 22 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారు. హ్యూమేనిటి ఫస్ట్ ద్వారా 345 వైద్య శిబిరములు నిర్వహించబడినవి.

75 వేల కంటే అధిక వాఖిఫీన్ అనగా జీవితము సమర్పించు బాల బాలికలతో కూడిన ఆధ్యాత్మిక సైన్యము సిద్ధమగుతుంది.

సుమారు (3000) మూడు వేల వాటర్ పంప్ సెట్లు ఏర్పాటు చేయబడెను.

కేవలం 2020-21 సం॥లో 1,21,179 క్రొత్త బైఅత్‌లు అయినవి. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

చివరలో అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి గురించి ప్రత్యేకంగా ఖాదియాన్ దారుల్ అమాన్ అభివృద్ధి గురించి సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం గొప్ప భవిష్యవాణీలను కూడ నేను ప్రస్తావించదలచితిని. ఇది ఐదవ ఖిలాఫత్ శుభకర కాలములో ఎంతో ఉన్నత రీతిలో పూర్తి అయినది. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు భవిష్యవాణి చేసిరి.



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 23 OCT 2025, Issue No 43- 44

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

"ఖాదియాన్ సూర్యుని వలె ప్రకాశించి, ఇదొక సత్యవంతుని స్థలమని నిరూపించు రోజు ఒకప్పుడు తప్పక వచ్చును." (దాఫివుల్ బలా-రూహాని ఖజాయిన్ సంపుటి 18)

ఖాదియాన్ ఈ అభివృద్ధి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలము నుండి నాలుగవ ఖిలాఫత్ కాలము వరకు క్రమంగా జరిగినది. అనంతరం ఐదవ ఖిలాఫత్ పవిత్ర కాలములో గొప్ప విప్లవాత్మక అభివృద్ధి మొదలైనది.

ఖాదియాన్ ప్రచారము ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షంగా ప్రపంచ నలుమూలలలో ఉర్దు, అరబి, ఆంగ్ల ప్రసారాల ద్వారా జరుగుతుంది.

ఖాదియాన్‌లో శరవేగంగా అహ్మదీ జనాభా పెరుగుతుంది.

ఖాదియాన్‌లో చాలా అందమైన భవనములు నిర్మించబడుతున్నవి. వీటిలో కేంద్ర మస్జిదుల నిర్మాణము, విశాలత, ఇతర వీధులలో మస్జిదుల నిర్మాణము, మినారతుల్ మసీహ్ అలంకరణ, దారుల్ మసీహ్ మరమ్మతు, బహెష్తి మఖ్‌బరహ్‌లో ద్వితీయ శక్తి బహిర్గతమైన ప్రాంత అలంకరణ, స్మారకం, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సమాధి చుట్టు క్రొత్తగా నిర్మించిన ప్రహారి గోడ. దీని నిర్మాణ సందర్భమున ఖాదియాన్ జమాఅత్ సభ్యులకు కాపలా విధులు నిర్వహించే గొప్ప అనుగ్రహము లభించినది. జామిఅహ్ అహ్మదియ్యహ్ నిర్మాణము. కార్యాలయము నిర్మాణము. నూరుద్దీన్ గ్రంథాలయ గొప్ప సముదాము. గెస్ట్ హౌజ్‌ల నిర్మాణము. లజ్న ఇమాఇల్లాహ్ భారత్ కార్యాలయ నిర్మాణము. నూర్ ఆసుపత్రి గొప్ప భవన నిర్మాణము. ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్. పాత పాఠశాలలో సదర్ అన్జుమన్ అహ్మదియ్యహ్ కార్యాలయముల నిర్మాణముతో పాటు గౌరవప్రదమైన సెటింగ్ మరియు అలంకరణ.

అల్‌హందులిల్లాహ్! నేడు ఖాదియాన్ గతము కంటే అధిక రీతిలో ప్రపంచ ఆకర్షణ కేంద్రంగా నిలిచినది. ఇదంతా ఖిలాఫత్ గొప్ప అనుగ్రహము. ఖాదియాన్ హక్కులు చెల్లించుటకు, తమ తమ బాధ్యతలను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మీలో ప్రత ఒక్కరి బాధ్యత ఏమనగా .... తన సంపూర్ణ ప్రగతి, అభివృద్ధికి మూలము ఖిలాఫత్ తో ముడిపడు వుండుటలోనే గలదని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. తమను తాము ఇమామ్‌తో జోడించుకొని వున్న వ్యక్తి మాత్రమే జమాఅత్‌కు ప్రయోజనము కలిగించగలడు. తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకొని వుండని వ్యక్తి ప్రపంచ విద్యలు ఎన్నిటిలో ఆరితేరినను అతని స్థాయి శూన్యమే. మీ తెలివి తేటలు, ప్రణాళికలు ఖిలాఫత్ ఆధ్వర్యములో వున్నంత వరకు, తమను తాము ఇమామ్ విధేయులుగా వుంచుకొన్నంత వరకు, అతని సంజ్ఞల ప్రకారము నడుచుకొన్నంత వరకు అల్లాహ్ తఆలా సహాయ, సహాకారము మీకు అందుతుండును."

(అల్ ఫజల్ దిన పత్రిక 30 మే 2003 పుట 2, బదర్ 18-25 డిసంబర్ 2008)

గౌ॥ శ్రోతలారా! చివరలో నేను గొప్ప ప్రగతి గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలతో పాటు కొన్ని విశ్వాసభరిత సంఘటనలను కూడ ప్రస్తావించదలచితిని. గత రెండు సంవత్సరముల నుండి ప్రపంచము భయంకరమైన ప్రపంచ వ్యాప్త కరోనా మహమ్మారి వలన ప్రతి విభాగము అతలాకుతలమైనది. దీనికి తలవంచని శాఖ అంటు ఏది లేదు. ప్రతి చోట కష్టము, ఆపదలు దర్శనమిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రతి మైదానములో ప్రగతిపథాన నడుస్తుంది. హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ద్వారా ప్రవేశపెట్టిన అహ్మదియ్యహ్ జమాఅత్ అభివృద్ధి నివేదికయే అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అన్ని విభాగాలలో అభివృద్ధి అందిస్తున్నాడని నిరూపిస్తుంది. జమాఅత్ సభ్యులలో శుభము కలుగుతుంది. జమాఅత్ ధనములో శుభము కలుగుతుంది. అహ్మదియ్యహ్ ఖిలాఫత్ ఆధ్వర్యములో అంతర్జాతీయ అహ్మదియ్యహ్ జమాఅత్ రోజు రోజుకు ప్రపంచములోని ప్రతి చోట అభివృద్ధి ఢంకా మోగిస్తుంది.

చివరిలో నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాస భరిత పంక్తిని ప్రవేశపెట్టి నా ఉపన్యాసమును ముగిస్తాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నూతన భూమి, క్రొత్త ఆకాశము వుండును. సత్యపు సూర్యుడు పడమర నుండి ఉదయించే రోజులు దగ్గరలోనే వున్నాయి. ఐరోపాకు నిజమైన దేవుని గురించి తెలియును. అనంతరం పశ్చత్తాప ద్వారము మూసివేయబడును. ఎందుకనగా ప్రవేశించువారు చాలా శ్రమటోడ్చి ప్రవేశింతురు. స్వభావరీత్యా హృదయ ద్వారములు మూసుకున్న వారు, కాంతిని కాక అంధకారమును ప్రేమించు వారు మాత్రమే మిగిలిపోవుదురు. ఇస్లాం తప్ప ఇతర పక్షములన్ని నాశనమైపోవును. ఇతరత్రా దాడులన్ని నిష్ఫలమై పోవును. ఒక్క ఇస్లాం ఆకాశ దాడి తప్ప. ఎందుకనగా అది దాజ్జాలి శక్తిని ముక్కలు ముక్కలు చేయనిదే చల్లబడదు. అరణ్యవాసులు, ఎలాంటి విద్యలు లేని నిరక్షరాస్యులు సైతం తమలో భావించు, గ్రహించుకునే నిజమైన దైవ ఏకత్వము అన్ని దేశాలలో వ్యాపించు రోజులు సమీపములోనే వున్నాయి. ఆ రోజు కృత్రిమ పరిహారము మిగలదు, కృత్రిమమైన దేవుడు వుండడు. దేవుని ఒక్క హస్తము అవిశ్వాస ప్రణాళికలన్నిటిని సర్వనాశనం చేయును. కాని ఇదంతా ఏదేని ఖడ్గము లేదా తుపాకీతో కాక సత్యస్వభాము గల ఆత్మలకు జ్యోతి ప్రసాదించడంతో జరుగును. నేను చెప్తున్న ఈ విషయములు అప్పుడు అర్థమగును."

(తబ్లీఘె రిసాలత్ సంపుటి 6 పుట 8)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు వార్తనందించెను. అతడు నాకు చాలా వైభవము ప్రసాదించును, నా పట్ల అభిమానము ప్రజల హృదయములలో నాటును, నా సంస్థను ప్రపంచమంతటా వ్యాపింపజేయును, వర్గములన్నిటిపై నా వర్గమునకు విజయము ప్రసాదించును. నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఉత్తమ ప్రతిభ పొంది తమ సత్య కాంతితో, తమ నిదర్శనములతో, సంకేతముల ఆధారంగా అందరిని మౌనము దాల్చే విధంగా చేయుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి దాహము తీర్చుకొనును. ఈ సంస్థ వేగంగా పెరుగును, వ్యాపించును, తుదకు మొత్తం ప్రపంచమును ఆవహించుకొనును. మధ్యలో చాలా ఆకంటకములు కలుగును, ఆపదలు సంభవించును. కాని దేవుడు అన్నిటిని మధ్యలో నుండి తొలగించును, తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ నన్ను సంబోధిస్తు ఇట్లనెను. నేను నీకు శుభము తర్వాత శుభము ఎంతగా అందింతుననగా చక్రవర్తులు నీ వస్త్రముల ద్వారా శుభము అన్వేషింతురు."

(తజల్లియాతె ఇలాహియ్యహ్ - రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 408-410)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఓ సర్వ జనులారా! భూమ్యాకాశములను సృష్టించిన దేవుని భవిష్యవాణి ఇది. అతడు తన ఈ జమాఅత్‌ను అన్ని దేశములలో వ్యాపింపజేయును. నిదర్శనములు, సంకేతముల ఆధారంగా అందరిపై వారికి విజయము నొసంగును. ప్రపంచములో ఈ ఒక్క ధర్మము మాత్రమే గౌరవముతో గుర్తించబడు రోజులు సమీపములో వచ్చును. అల్లాహ్ తఆలా ఈ ధర్మము, సంస్థలో మహా గొప్ప స్థాయి, మహిమాన్విత శుభములు కలిగించును. ఈ సంస్థను అంతమొందించుటకు ఆలోచిస్తున్న ప్రతి ఒక్కరిని అల్లాహ్ అసఫలము చేయును. ఈ విజయము శాశ్వతంగా అనగా ప్రయళ దినము వరకు కొనసాగును."

(తజ్కిరతుష్షహాదతైన్-రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 66-67)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz